ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 10 జూన్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 81 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## భళిరా..భారత్




# మోడీ 3.0

## మూడోసారి మోదీ పట్టాభిషేకం





**న్యూఢిల్లీ, జూన్ 9 (అక్షరం న్యూస్)**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలో ముచ్చటగా మూడోసారి 'మోదీ 3.0 ప్రభుత్వం' కొలువుదీరింది. మోదీ రికార్డు స్థాయిలో 3వ సారి ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నరేంద్ర మోదీతో పాటు మంత్రి మండలిని ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో వరుసగా మూడు సార్లు భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రికార్డును మోదీ సమానం చేశారు. ఇక మోదీతో పాటు మొత్తం 72 మంది కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేశారు. మోదీ 3.0 ప్రభుత్వంలో 30 మంది కేబినెట్ మంత్రులు, 5 మంది స్వతంత్ర మంత్రులు, 36 మంది సహాయ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. వీరి పోర్ట్‌ఫోలియోలను తర్వాత ప్రకటించనున్నారు.

ఓబీసీలు 27 మంది

సామాజిక సమీకరణాల పరంగా చూస్తే కేంద్ర మంత్రి మండలిలో మొత్తం 27 మంది ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) వారికి స్థానం కల్పించారు. 10 మంది ఎస్సీలు, 5 మంది ఎస్టీలు, 5 మంది మైనారిటీ వర్గాలకు చెందినవారు ఉన్నారు. ఇక రికార్డు స్థాయిలో 18 మంది సీనియర్ మంత్రులు ప్రధాన మంత్రిత్వ శాఖలను నిర్వర్తించనున్నారు.

**మంత్రుల జాబితా ఇదే..**

బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, హర్యానా మాజీ ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, ఆరుసార్లు ఎంపీ జుయల్ ఓరం, బీజేపీ గుజరాత్ చీఫ్ సీఆర్ పాటిల్ ప్రధాని మోదీ కేబినెట్‌లో కొత్తగా చేరారు. ఇక ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా ఉన్న జితిన్ ప్రసాద్, కర్ణాటక మాజీ మంత్రి వీ.సోమన్న సహాయ మంత్రిగా కొత్తగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరితో పాటు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, ఎస్ జైశంకర్, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ, పీయూష్ గోయల్, ప్రహ్లాద్ జోషి,

మిగతా 2లో..



## పైరవీలు చేసి పొందిన పెన్షన్లు

# రద్దు చేస్తాం

### అర్హులకు పెన్షన్ ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి పొంగులేటి

**ఖమ్మం, జూన్ 9 (అక్షరం న్యూస్)**
గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అనర్హులు పైరవీలు చేసి పెన్షన్ తీసుకుంటే వాటన్నింటినీ ఆపేస్తా_మని రెవిన్యూ శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం లో నేడు ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. రెవిన్యూ అధికారులు గ్రామాల్లో సభలు పెట్టి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కాని భూమి సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.తెలంగాణ ప్రజల కష్టపలితంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇళ్ళ స్థలం, ఇళ్ళు ఇచ్చే బాధ్యత తనదేనని మంత్రి పొంగులేటి అన్నారు. అర్హులైన పేదలకు పెన్షన్ ఇవ్వాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. గ్రామాల్లో ఇళ్ళపై నుంచి వెళ్లిన హై టెన్షన్ విద్యుత్ లైన్లను కూడా రెండు నెలల్లో మార్పిస్తామని చెప్పారు. వర్షాకాలం సాగుకు చివరి భూముల వరకు నీళ్లు వచ్చే విధంగా అధికారులు చూడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.



## రెండో సారి కిషన్ రెడ్డికి మోదీ

# కేబినెట్‌లో చోటు..

**హైదరాబాద్, జూన్ 9 (అక్షరం న్యూస్)**
తెలంగాణ లోని. సికింద్రాబాద్ నుంచి గెలుపొందిన కిషన్ రెడ్డి రెండో సారి మోదీ కెబినెట్ లో చోటు దక్కింది. ఇవాళ సాయంత్రం మోడీతో కలిసి ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానం నుంచి పోటీ చేసిన కిషన్ రెడ్డి మరోసారి విజయం సాధించారు. గతంలోనూ ఇదే స్థానంలో గెలిచారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా కొనసాగుతున్నారు.

**కిషన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం..**

కిషన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం తిమ్మాపురం గ్రామంలో జన్మించారు. టూల్ డిజైనింగ్‌లో డిప్లొమా. 1977లో జనతా పార్టీలో చేరారు. అంతకుముందు సంఘ్ కార్యకర్త. 1980లో రంగారెడ్డి జిల్లా బీజేపీ యువమోర్చా కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2001లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారిగా, 2004లో భారతీయ జనతా యువమోర్చా జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు.బీజేపీలో కీలక నేతగా ఎదిగిన కిషన్ రెడ్డి తొలిసారి హిమాయత్ నగర్ శాసనసభ నుంచి పోటీ చేసి గెలుపొందారు. హైదరాబాద్ నగరంలో సీటు. నియోజకవర్గాల పునర్విభజన కారణంగా 2009లో అంబర్ పేట నుంచి పోటీ చేశారు. 2009 ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. 2010లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

మిగతా 2లో..



# అధికారులూ. ఇక పరుగులు పెట్టాల్సిందే

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

2లో..



## ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్ష



**హైదరాబాద్, జూన్ 9 (అక్షరం న్యూస్)**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి నేతృత్వంలో అధికార యంత్రాంగం పకడ్బందీ పరీక్షకు 18,663 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా 14,577 మంది పరీక్షలు రాశారు. 4,086 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ప్రవేశ సమయం తర్వాత నిమిషం ఆలస్యంగా వచ్చిన

## వచ్చే 5 రోజులు

# భారీ వర్షాలు

### చురుగ్గా నైరుతి రుతుపవనాలు

2లో..



# భళిరా..భారత్

పాకిస్థాన్‌పై ఉత్కంఠ విజయం
మూడు వికెట్లతో బుమ్రా విజృంభణ..
బాబర్ సేనకు వరుసగా రెండో ఓటమి
రాణించిన పాక్ బౌలర్లు
భారత్ 119 ఆలౌట్

ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై భారత్ అద్భుత విజయాల ప్రస్థానం దిగ్విజయంగా కొనసాగుతున్నది. వేదిక ఏదైనా విజయం మనదే అన్న రీతిలో టీమ్‌ఇండియా ముమ్వెన్నెల పతాకాన్ని సగర్వంగా రెపరెపలాడించింది. అగ్రరాజ్యం అమెరికా గడ్డపై దాయాదిని మట్టికరిపిస్తూ తమ విజయాల రికార్డును మరో మెట్టు ఎక్కించింది. తొలుత పాక్ పేసర్ల ప్రతాపానికి బ్యాటర్లు కుదేలైన వేళ.. భారత్ 119 పరుగులకే కుప్పకూలింది. రిషబ్ పంత్(42) ఒంటరిపోరాటం జట్టుకు పోరాడే స్కోరు కట్టబెట్టింది. బ్యాటర్లు విఫలమైన చోట మన బౌలర్లు విశ్వరూపం ప్రదర్శించారు. బుమ్రా సూపర్ స్పెల్‌తో జట్టుకు చారిత్రక విజయాన్ని కట్టబెట్టాడు.

న్యూయార్క్: ఇది కదా మ్యాచ్ అంటే! టీ20లలో బ్యాటర్ల రొడ్డకొట్టుడు బాదుడు కంటే 'లో స్కోరింగ్ థ్రిల్లర్'లో ఉండే మజాను భారత్-పాక్ మ్యాచ్ మరోసారి అందించింది. చివరి బంతి దాకా ఇరు జట్ల మధ్య నువ్వా నేనా అంటూ దోబూచులాడిన విజయం ఆఖరికి భారత్‌ను వరించింది. ఆదివారం న్యూయార్క్ లోని నసావు స్టేడియం వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ సేన 6 వికెట్ల తేడాతో అత్యద్భుత విజయం అందుకుంది. పాక్ చతుర్దయం నసీమ్ షా (3/21), హారీస్ రవూఫ్ (3/21), మహ్మద్ అమిర్ (2/23), షహీన్ అఫ్రిది (1/29) నిప్పులు చెరగడంతో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. 19 ఓవర్లలో 119 పరుగులకే ఆలౌట్ అయింది. రిషభ్ పంత్ (31 బంతుల్లో 42, 6 ఫోర్లు) టాప్ స్కోరర్ కాగా అక్షర్ పటేల్ (20) గుడ్డిలో మెల్లలా ఫర్వాలేదనిపించాడు. భారత బ్యాటర్లలో కోహ్లీతో సహా ఏకంగా ఎనిమిది మంది 'సింగిల్ డిజిట్'కే పరిమితమయ్యారు. బ్యాటర్లు విఫలమైనా బౌలర్లు సమిష్టిగా రాణించడంతో పాకిస్థాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 113/7కే పరిమితమైంది. రిజ్వాన్ (44 బంతుల్లో 31, 1 ఫోర్, 1 సిక్సర్) రాణించినా మిగిలిన బ్యాటర్లు ఒత్తిడికి చిత్తయ్యారు. భారత విజయంలో కీలక పాత్ర పోషించిన బుమ్రా (3/14)కే 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది.

వచ్చారు.. వెళ్లారు..

కీలక మ్యాచ్‌లో భారత బ్యాటింగ్ ఆర్డర్ దారుణాతి దారుణంగా విఫలమైంది. రోహిత్ (13), కోహ్లీ (4), సూర్యకుమార్ (7), శివమ్ దూబె (3), హార్దిక్ పాండ్యా (7), రవీంద్ర జడేజా (0) అలా వచ్చి ఇలా వెళ్లారు. ఇన్నింగ్స్ మూడో బంతినే భారీ సిక్సర్‌గా మలిచిన రోహిత్, ఎదుర్కున్న తొలి బంతినే బౌండరీగా మలిచిన కోహ్లీ ఆరు బంతుల వ్యవధిలో పెవలియన్ చేరారు. కోహ్లీని నసీమ్ షా ఔట్ చేయగా రోహిత్‌ను షహీన్ పెవిలియన్‌కు పంపాడు. ఈ క్రమంలో భారత్.. పంత్‌కు జోడీగా అక్షర్‌ను పంపింది. ఈ జోడీ పాక్ పేస్ బౌలర్లను అడ్డుకున్నా వేగంగా పరుగులు రాబట్టలేకపోయింది. మూడో వికెట్‌కు 39 పరుగులు జోడించిన ఈ జంటను 8వ ఓవర్లో అమిర్ విడదీయడంతో వికెట్ల పతనం వేగం పుంజుకుంది. ఆ తర్వాత వచ్చినోళ్లలో ఒక్కరు కూడా రెండంకెల స్కోరు కూడా చేయలేకపోయారు. భారత అభిమానులు గంపెడాశలు పెట్టుకున్న సూర్యకు హారీస్ రవూఫ్ చెక్ పెట్టగా దూబె నసీమ్ షాకే రిటర్న్ క్యాచ్ ఇచ్చాడు. అమిర్ 15వ ఓవర్ వరుస బంతుల్లో పంత్, జడేజాను ఔట్ చేశాడు. అర్ష్‌దీప్ (9), సిరాజ్ (7 నాటౌట్) పుణ్యమా అని భారత్ మూడంకెల మార్కును దాటగలిగింది. భారత ఇన్నింగ్స్ మొదటి 10 ఓవర్లలో 3 వికెట్లకు 81 పరుగులు చేస్తే తర్వాతి 9 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 38 పరుగులే చేయగలిగింది.

రిజ్వాన్ ఒక్కడే..
స్వల్ప ఛేదనలో పాకిస్థాన్ సైతం తడబడింది. బాబర్ ఆజమ్ (13), ఉస్మాన్ ఖాన్ (13), ఫకర్ జమాన్ (13) విఫలమైనా రిజ్వాన్ పాక్‌ను గెలుపు దిశగా నడిపించాడు. సహచరుల అండతో విజయం దిశగా సాగుతున్న పాక్‌ను బుమ్రా దెబ్బకొట్టాడు. 15వ ఓవర్లో రిజ్వాన్‌ను క్లీన్‌బౌల్డ్ చేసి భారత్‌ను పోటీలోకి తెచ్చాడు. అప్పటికీ ఆజట్టు విజయానికి 4 ఓవర్లలో 36 పరుగులు కావాలి. కానీ తర్వాతి వరుస ఓవర్లలో అక్షర్ 2 పరుగులే ఇవ్వగా.. షాదాబ్ (4)ను ఔట్ చేసిన హార్దిక్ 5 రన్స్ ఇచ్చాడు. 18వ ఓవర్లో సిరాజ్ 9 పరుగులిచ్చాడు. బుమ్రా 19వ ఓవర్లో 3 పరుగులే ఇచ్చి కీలక ఇఫ్తికార్ (5) వికెట్ తీశాడు.
ఆఖరి ఓవర్ సాగిందిలా..
చివరి ఓవర్‌లో పాక్ గెలుపునకు 18 పరుగులు కావాల్సి ఉండగా.. అర్ష్‌దీప్ తొలి బంతికి ఇమాద్ వసీం (15)ను ఔట్ చేశాడు. 2,3 బంతుల్లో రెండు పరుగులు రాగా 4,5 బంతుల్లో నసీమ్ షా రెండు బౌండరీలు సాధించినా అప్పటికీ ఆ జట్టు విజయానికి 1 బంతికి 8 పరుగులు అవసరం ఉండటంతో పాక్ ఓటమి ఖరారైంది.

సంక్షిప్త స్కోర్లు:
భారత్: 19 ఓవర్లలో 119 ఆలౌట్ (పంత్ 42, అక్షర్ 20, నసీమ్ 3/21, హారీస్ 3/21).

పాకిస్థాన్: 20 ఓవర్లలో 113/7 (రిజ్వాన్ 31, ఇమాద్ 15, బుమ్రా 3/14, హార్దిక్ 2/24)

## మూడోసారి కొలువైన
# మోదీ ప్రభుత్వం..

జ్యోతిరాదిత్య సింధియా, అశ్వినీ వైష్ణవ్, కిరెన్ రిజిజు, ధర్మేంద్ర ప్రధాన్, సర్బానంద సింగ్, జీ.భూపేందర్ రాజ్ యాదవ్, షెకావత్, జీ.కిషన్ రెడ్డి, బండి సంజయ్, తదితరులు ప్రమాణస్వీకారం చేసినవారి జాబితలో ఉన్నారు.
ఎన్డీయే మిత్రపక్షాల నుంచి వీరే..

ఎన్డీయే మిత్రపక్షాల నుంచి మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసినవారి విషయానికి వస్తే.. ఎల్‌జేపీ (రామ్‌విలాస్) అధినేత చిరాగ్ పాశ్వాన్, జేడీ(ఎస్) నేత హెచ్‌డీ కుమారస్వామి, హిందుస్థాన్ అవామ్ మోర్చా వ్యవస్థాపకుడు జితన్ రామ్ మాంఝీ, జేడీ(యూ) నేత రాజీవ్ రంజన్ అకా లలన్ సింగ్, టీడీపీ ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కేబినెట్ హోదా కలిగిన కేంద్ర మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక జితేంద్ర సింగ్, రాందాస్ అథవాలే, నిత్యానంద రాయ్, అర్జున్ రామ్ మేఘ్వాల్, శ్రీపాద్ నాయక్, రావ్ ఇంద్రజిత్ సింగ్, క్రిషన్ పాల్ గుర్జార్ సహాయ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. బుల్దానా ఎంపీ ప్రతాప్‌రావు జాదవ్, టీడీపీ ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్, ఆర్ఎల్‌డీ చీఫ్ చీఫ్ జయంత్ చౌద, అప్నాదళ్ ఎంపీ అనుప్రియా పటేల్ కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు.

తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురు..
తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం ఐదుగురు కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఏపీ నుంచి శ్రీకాకుళం ఎంపీ కింజారపు రామ్మోహన్ నాయుడు, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్, నరసాపురం శ్రీనివాస వర్మ ప్రమాణస్వీకారం చేశారు. ఇక తెలంగాణ నుంచి బీజేపీ ఎంపీలు జీ.కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్‌లు ప్రమాణం చేశారు.
హాజరైన మల్లికార్జున ఖర్గే..

ప్రధాని మోదీ 3.0 ప్రభుత్వ ప్రమాణస్వీకారోత్సవానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరయ్యారు. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా ఈ కార్యక్రమానికి హాజరవడం తన బాధ్యత అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా తృణమూల్ కాంగ్రెస్, వామపక్షాలకు చెందిన పలువురు ప్రతిపక్ష పార్టీల నేతలకు ఆహ్వానాలు అందినప్పటికీ వారి హాజరుకాలేదు.

అతిథులుగా ఏడు దేశాల అధినేతలు..

ఏడు దేశాల అధినేతల అతిథులుగా విచ్చేశారు. పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులు, భూటాన్, నేపాల్, మారిషస్, ఫిలిప్పైన్స్ దేశాల నుంచి విచ్చేశారు. మొత్తం 8,000 మంది అతిథులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారని అంచనాగా ఉంది. కాగా ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి 293 సీట్లు సాధించింది. బీజేపీకి 240 స్థానాలు గెలవగా మిగతా సీట్లు మిత్ర పక్షాలకు వచ్చాయి. కాగా ప్రభుత్వ ఏర్పాటుకు మేజిగ్ ఫిగర్ 272గా ఉన్న విషయం తెలిసిందే.

## రెండో సారి కిషన్ రెడ్డికి మోదీ
# కేబినెట్‌లో చోటు..

2014లో మరో అవకాశం వచ్చింది. 2014 ఎన్నికల్లో అంబర్ పేట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి మళ్లీ గెలుపొందారు. 2016 నుంచి 2018 వరకు అసెంబ్లీలో బీజేపీ శాసనసభాపక్ష నేతగా పనిచేశారు. 2018 ఎన్నికల్లో అంబర్ పేట నుంచి పోటీ చేసిన కిషన్ రెడ్డి ఓటమి పాలయ్యారు. అయితే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఇందులో గెలవడమే కాకుండా కేంద్రంలో మంత్రి పదవి కూడా దక్కింది. ఇటీవలి వరకు, అతను కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రిగా కూడా పనిచేశారు.

బయోడేటా
గంగాపురం కిషన్ రెడ్డి
జననం : 15 జూన్ 1964
స్వగ్రామం : రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్
తండ్రి : జి.స్వామిరెడ్డి
తల్లి : ఆండాలమ్మ
భార్య : కావ్యారెడ్డి
పిల్లలు : ఒక కుమార్తె, ఒక కుమారుడు
పదవులు

2004 నుంచి 2009 వరకు హిమాయత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా, అసెంబ్లీలో బీజేపీ ఫ్లోర్ లీడర్ గా పనిచేశారు
2009లో అంబర్ పేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కిషన్ రెడ్డి పోటీ చేశారు.
2014 వరకు అంబర్ పేట అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేగా, శాసనసభలో బిజెపి ఫ్లోర్ లీడర్‌గా
2019లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచారు.
సహాయ మంత్రి..

2019 మే 30న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2021 వరకు సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు.
కేంద్రమంత్రి..
గత ప్రభుత్వ హయంలో పర్యాటక శాఖ , సాంస్కృతిక శాఖా మంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు.
ప్రస్తుతం
సికింద్రాబాద్ నుంచి ఎంపీగా గెలుపు
పార్టీ పదవులు
1982 నుండి 1983 వరకు ఆంధ్రప్రదేశ్ యువమోర్చా రాష్ట్ర కోశాధికారిగా ..
1983 నుండి 1984 వరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, భారతీయ జనతా యువ మోర్చా, ఆంధ్రప్రదేశ్
1986 నుండి 1990 వరకు భారతీయ జనతా యువమోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా.. .
1990 నుండి 1992 వరకు భారతీయ జనతా యువ మోర్చా జాతీయ కార్యదర్శిగా మరియు దక్షిణ భారతదేశ ఇంచార్జిగా %ా
1992 నుండి 1994 వరకు భారతీయ జనతా యువ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడిగా 1994 నుంచి 2001 వరకు భారతీయ జనతా యువ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శిగా
2001 నుండి 2002 వరకు భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారిగా, రాష్ట్ర అధికార ప్రతినిధిగా, ప్రధాన కార్యదర్శిగా %ా
2002 నుంచి 2004 వరకు బీజేవైఎం జాతీయ అధ్యక్షుడిగా %ా
2004 నుంచి 2005 వరకు బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీఎస్ గా, అధికార ప్రతినిధిగా
ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా

# ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్ష

వారిని పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించక పోవడంతో కొందరు అభ్యర్థులు నిరాశతో వెనుదిరిగారు. జిల్లా కేంద్రంలోని వాణినికేతన్, ఉమెన్స్ డిగ్రీ కళాశాల, భగత్‌నగర్ కేంద్రాల్లోనే 11 మంది అభ్యర్థులను లోనికి అనుమతించలేదు. జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ కోసం 36 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఒక్కో పరీక్షా కేంద్రానికి ఒక డిపార్టుమెంటల్ అధికారితో పాటు ఒక అబ్జర్వర్‌ను చొప్పున మొత్తం 36 మంది డిపార్టుమెంటల్ అధికారులు, 36 మంది అబ్జర్వర్లను నియమించారు. పరీక్షలను పర్యవేక్షించేందుకు ఏడుగురు రూట్ ఆఫీసర్లను, ఏడుగురు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులను, 208 మందిని ఐడెంటిఫికేషన్ అధికారులను నియమించారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఈ పరీక్షకు అభ్యర్థులను ఉదయం 9 గంటల నుంచే పరీక్షా కేంద్రాలోకి అనుమతించారు. పరీక్షా కేంద్రం ప్రధాన ద్వారం వద్దనే పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల హాల్‌టికెట్, ఒక కలర్ ఫొటోతోపాటు , ఒరిజినల్ ఆధార్‌కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డులను పరిశీలించిన తర్వాతనే లోనికి అనుమతించారు. అనేక పరీక్షా కేంద్రాలకు మహిళలు చంటిపిల్లలు, చిన్నపిల్లలను వెంటతీసుకొని రాగా, కొన్ని చోట్ల తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులతో కలిసి అభ్యర్థులు రాగా వారిని పరీక్షా కేంద్రానికి కొద్ది దూరంలోనే పోలీసులు నిలిపివేసి కేవలం అభ్యర్థులను మాత్రమే పంపించడంతో పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులు బారులు తీరారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేయడంతో పాటు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న అన్వర్ మీర్జా పర్వేజ్ బేగ్ మద్యం సేవించి జ్యోతిష్మతి కళాశాలలో విధులకు హాజరయ్యాడు. సమాచారం అందుకున్న ఎల్ఎండి ఎస్సై చేరాలు మద్యం సేవించిన ఉద్యోగిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం తిమ్మాపూర్ తహసీల్దార్ కార్యాలయానికిఅప్పగించారు.
పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్
పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని వాణినికేతన్, పారమిత స్కూల్, ఎల్ఎండి కాలనీలోని వాగేశ్వరీ, జ్యోతిష్మతి, శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలను ఆయన సందర్శించి, పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రఫుల్‌దేశాయ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి ఆధ్వర్యంలో పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాటు చేశామని, పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని అన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన ఉద్యోగులు, సిబ్బంది, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కొడంగల్ లిఫ్ట్‌తో ఆర్థిక భారం !

**ప్రెషర్ మెయిన్స్‌తో 52 కోట్లు అదనం**
**మెయింటెనెన్స్ ఖర్చులు ఎక్స్‌ట్రా**
**భారీగా పెరిగిన ఎత్తిపోతల బడ్జెట్**
**ఉద్ధండాపూర్ నుంచి ప్రతిపాదనలున్నా పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం**
**టన్నెల్‌ఆలస్యమవుతుం దని సాకులు**
**పంప్‌హౌస్, ఎరక్షన్‌కు అదే సమ యం పడుతుందన్న అధికారులు**



హైదరాబాద్, జూన్ 9 సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో నిధులను వృథా చేయబోము అంటూ ఒకవైపు ప్రకటిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆచరణలో అందుకు భిన్నంగా ముందుకు సాగుతున్నది. అందుకు తాజాగా ప్రతిపాదించిన నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం (ఎన్‌కేఎల్‌ఐఎస్) ఉదాహరణగా నిలుస్తున్నది.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కొడంగల్, నారాయణపేట నియోజకవర్గాలకు సాగునీటిని అందించే ప్రతిపాదనలున్నా, వాటిని పక్కనపెట్టి రూ.4,350 కోట్ల వ్యయంతో ఎన్‌కేఎల్‌ఐఎస్‌ను చేపట్టేందుకు సిద్ధమవుతున్నది. తొలుత ప్రతిపాదించిన సొరంగ నిర్మాణాలను కాదని, ప్రెషర్ మెయిన్స్‌ను ప్రతిపాదించింది. దీంతో రూ.53 కోట్ల వ్యయం పెరుగుతుండగా, ఏటా మెయింటెనెన్స్ చార్జీలు అదనపు భారం కానున్నాయి. ఈ ప్రతిపాదనలపై ఇంజినీర్లు, సాగునీటిరంగ నిపుణులు అభ్యంతరాలు వ్యక్తంచేస్తున్నారు.

3,117 కోట్ల నుంచి 4,350 కోట్లకు పెంపు
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణపేట, కొడంగల్, మక్తల్ నియోజకవర్గాల్లోని రూ.లక్ష ఎకరాలకు సాగునీటితోపాటు నారాయణపేట జిల్లాలో తాగునీటి అవసరాలకు ఎన్‌కేఎల్‌ఐఎస్ చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. రెండు దశల్లో చేపట్టనున్న లిఫ్ట్ పనులకు త్వరలోనే టెండర్లు పిలిచేందుకు సన్నాహాలు చేస్తున్నది.

మొదటి దశలో భూత్పూరు జలాశయం నుంచి ఊటూరు చెరువుకు, అకడి నుంచి జయమ్మ చెరువుకు, అకడి నుంచి కనుకుర్తి చెరువుకు లిఫ్ట్ చేయనున్నారు. మొదటి దశ పనులకు రూ.2,945 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. రెండో దశలో జాజాపూర్, దౌల్తాబాద్, బొమ్రాస్‌పేట, లక్ష్మీపూర్, ఎర్లపల్లి, హన్నాబాద్, కొడంగల్ చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి, గ్రావిటీ కాల్వలు, ఆయకట్టుకు నీటిని అందించే డిస్ట్రిబ్యూటరీ కాల్వలను నిర్మిస్తారు.

అందుకు రూ.1,404.50 కోట్లు వ్యయమవుతుందని అంచనావేశారు. మొత్తం ప్రాజెక్టు కోసం రూ.4,350 కోట్లుగా నిర్ణయించారు. వాస్తవంగా ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన సర్వేలు, డీపీఆర్ ప్రతిపాదనల ప్రకారం ఈ పథకానికి అయ్యే వ్యయం రూ.3,117 కోట్లుగా అంచనా వేసినా, ప్రస్తుత ప్రభుత్వం అంచనాలను సవరించటం గమనార్హం.

ప్రెషర్ మెయిన్స్‌తో అదనంగా 52 కోట్లు
గతంలో ప్రతిపాదించిన భూగర్భ సొరంగాల స్థానంలో ప్రెషర్ మెయిన్స్ ద్వారా నీటిని తరలించాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించడంతో ప్రాజెక్టు వ్యయం రూ.60 కోట్లు పెరగనున్నది. భూత్పూర్ రిజర్వాయర్ నుంచి నీటిని లిఫ్ట్ చేసి సొరంగాల ద్వారా తరలించాలి. దాదాపు 38 కిలోమీటర్ల పొడవు సొరంగాలను తవ్వాలి. భూగర్భ సొరంగాలకు బదులుగా ప్రెషర్ మెయిన్స్ ద్వారా నీటిని లిఫ్ట్ చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. భూసేకరణ, జియోలాజికల్ అధ్యయనాలు, సొరంగాలకు అడ్డుగా ఉండే రాళ్లు, బండల కటింగ్‌కు ఎకువ సమయం పడుతుందని, అందుకే ప్రెషర్ మెయిన్స్ నిర్మించాలని నిర్ణయించినట్టు చెప్తున్నది.

కానీ, ప్రభుత్వ వాదనలను ఇంజనీరింగ్ నిపుణులు కొట్టిపారేస్తున్నారు. ప్రెషర్ మెయిన్స్‌తో ప్రాజెక్టును చేపట్టినా మూడేండ్లు పడుతుందని స్పష్టం చేస్తున్నారు. మోటర్లు రావడానికి, పంప్‌హౌస్‌ల నిర్మాణం, మోటర్ల బిగింపునకు రెండున్నరేండ్లు పడుతుందని వివరిస్తున్నారు. సొరంగాల ద్వారా పంపింగ్ సిస్టమ్‌ను పూర్తిచేయడానికి రూ.963.89 కోట్లే అవసరం అయితే, ప్రెషర్ మెయిన్స్ ద్వారా రూ.1,016.57 కోట్లు అవుతుందని లెక్కలతో సహా తేటతెల్లం చేస్తున్నారు. అయినా, ప్రభుత్వం ప్రెషర్‌మెయిన్స్‌ను చేపడుతున్నదని ఇంజినీర్లు వివరిస్తున్నారు. అది కాంట్రాక్టర్లను బతికించడానికేనని విమర్శిస్తున్నారు.

'పాలమూరు'లో ప్రతిపాదనలున్నా..
కొడంగల్-నారాయణపేట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా మొత్తం లక్ష ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించాలని నిర్ణయించారు. మక్తల్ నియోజకవర్గంలో ఊటూరు, మక్తల్ మండలాల పరిధిలో 25,783 ఎకరాలు, నారాయణపేట నియోజకవర్గంలో నారాయణపేట, ధన్వాడ, దామరగిద్ద మండలాల్లో 20,472 ఎకరాలు, కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, మద్దూరు, కోస్గి, దౌల్తాబాద్, బొమ్రాస్‌పేట మండలాల్లో 53,745 ఎకరాలను ప్రతిపాదించారు.

దాంతోపాటు 0.38 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసి నారాయణపేట జిల్లాలోని పలు గ్రామాలకు తాగునీటిని అందించాలని నిర్ణయించారు. కానీ, ఆయా ప్రాంతాలకు ఇప్పటికే చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద సాగునీరు ఇవ్వాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఆ ప్రాజెక్టులో కీలకమైన ఉద్దండాపూర్ రిజర్వాయర్ నుంచి సాగునీరిచ్చేందుకు ప్రతిపాదలున్నాయి. కాల్వ తవ్వకానికి సైతం గత ప్రభుత్వం దాదాపు రూ.5,600 కోట్లు మంజూరు చేసింది.

ఉద్దండాపూర్ కెనాల్‌పై అదనంగా పలుచోట్ల చిన్న చిన్న లిఫ్ట్‌లను ఏర్పాటు చేసి కొడంగల్, నారాయణపేట నియోజకవర్గాల్లోని ఎత్తయిన ప్రాంతాలకు సైతం నీటిని అందించాలని నిర్ణయించింది. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రతిపాదనలన్నీ పక్కనపెట్టి నారాయణపేట, కొడంగల్ లిఫ్ట్‌ను చేపట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిధులు వృథా అవుతాయని ఇంజినీరింగ్ నిపుణులు వివరిస్తున్నారు. అదీగాక ఈ స్కీం వల్ల రాజీవ్‌భీమా ఆయకట్టుకు సైతం ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రతిపాదనలు మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.

# రాష్ట్ర డీజీపీ మార్పు?.. రెడ్డి వర్గానికే పోలీస్ బాస్ పదవి!

**రేసులో శివధర్‌రెడ్డి, సీవీ, కొత్తకోట**
**డీజీపీ నుంచి కమిషనర్ల దాకా బదిలీ**
**త్వరలోనే వెలువడనున్న ఉత్తర్వులు**

హైదరాబాద్, జూన్ 9 : పోలీసుశాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలని చూస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఆ దిశగా అడుగులు వేస్తున్నారని తెలిసింది. ఎ న్నికల కోడ్ ముగియడంతో ప్రభుత్వ నిర్ణయా లు అమలుకు, తమకు అనుకూలమైనవారిని కీలకపోస్టుల్లో నియమించేందుకు రంగం సిద్ధమైంది. ఐపీఎస్‌ల బదిలీలు ముగిసిన వెంటనే డీజీపీ మార్పు ఉంటుందని భావిస్తున్నారు.

అది కూడా రెడ్డి సామాజికవర్గం వారికే ఆ ఉన్నత పదవిని కట్టబెట్టే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. డీజీపీ రేసులో ఇం టెలిజెన్స్ అడిషనల్ డీజీగా ఉన్న శివధర్‌రెడ్డి, ఏసీబీ డీజీగా ఉంటూ ప్రభుత్వ లంచాధికారుల వెన్నులో వణుకుపుట్టిస్తున్న సీవీ ఆనం ద్, హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు. డీజీపీ రేసులో ఉంటారనుకుంటు న్న హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జితేందర్‌కు విజిలెన్స్ అదనపు బాధ్యతలు అప్పగించింది.
డీజీగా ప్రమోషన్ ఇచ్చి.. బాధ్యతలు అప్పగింత?
డీజీపీని మార్చాలనే ఆలోచన వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ శివధర్‌రెడ్డి వైపే మొగ్గు చూపుతున్నట్టు ప్రచారం జ రుగుతున్నది. అడిషనల్ డీజీ ర్యాంకులో ఇం టెలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డికి డీజీపీగా ప్రమోషన్ ఇవ్వనున్నారు. ప్రస్తుతం డీజీపీ ర్యాంకులో నలుగురు సీనియర్ ఐపీఎస్‌లు కొనసాగుతున్నారు. రవిగుప్తాతోపాటు మాజీ డీజీపీ అంజనీకుమార్, సీవీ ఆనంద్, జితేందర్ ఉన్నారు. డీజీపీ ర్యాంకులోనే విజిలెన్స్ డీజీగా ఉన్న రాజీవ్‌రతన్ గుండెపోటుతో చనిపోయారు.
టీఎస్ నారోటిక్స్ బ్యూరో డైరెక్టర్‌గా పనిచేసిన సందీప్ శాండిల్య కొద్దిరోజుల క్రితం పదవీ విరమణ పొందినా, ఏడాదిపాటు పదవీకాలం పొడిగించారు. ఈ రెండు డీజీపీ ర్యాంకులు ఖాళీగా ఉండటంతో ప్రస్తుతం హైదరాబాద్ సీపీగా ఉన్న కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీగా ఉన్న శివధర్‌రెడ్డికి డీజీపీలుగా పదోన్నతి ఇచ్చి.. శివధర్‌రెడ్డికి డీజీపీ బాధ్యతలు అప్పగిస్తారని సమాచారం. ఆ స్థానంలో సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి లేదా ఐజీ రమేశ్‌రెడ్డిని నియమించే అవకాశం ఉన్నది.
మొదట్నుంచి ముఖ్యమంత్రితోనే..
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా శివధర్‌రెడ్డి రేయింబవళ్లు పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రి ఏ కార్యక్రమానికి వెళ్లినా.. తోడుగా శివధర్‌రెడ్డి ఉంటున్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే లూప్‌లైన్‌లో ఉన్న పలువురి సీనియర్ ఐపీఎస్‌లకు కీలక పోస్టులు ఇప్పించడంలో శివధర్‌రెడ్డి కృషి చేశారని పోలీసు వర్గాలు చెప్తున్నాయి.

ఐజీల నుంచి ఎస్పీల వరకూ..
రాష్ట్రంలో అత్యంత కీలకమైన పోలీస్‌శాఖలో భారీ ప్రక్షాళనకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తున్నది. పోలీసుశాఖ బదిలీలకు సంబంధించి ఇప్పటికే ఫైలు కదిలిందని సమాచారం. రాచకొండ, కరీంనగర్, వరంగల్, రామగుండం కమిషనర్లకు స్థాన చలనం కలిగే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. రెండు మల్టీజోన్లలోనూ ఐజీలకు బదిలీతోపాటు పలువురు అడిషనల్ డీజీలకు సైతం కొన్ని శాఖలను కేటాయిస్తారని ప్రచారం సాగుతున్నది. ఖాళీగా ఉన్న ట్రాఫిక్ అడిషనల్ సీపీ పోస్టును భర్తీ చేస్తారని తెలిసింది.



## గ్రూప్ 1 పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన రామగుండం సీపీ ఎం. శ్రీనివాస్



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 9 అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలో గోదావరిఖని లోని చైతన్య డిగ్రీ కళాశాల, పెద్దపల్లి పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ కేంద్రం లోని %=దీ౨ఎ% స్కూల్, ప్రభుత్వ బాలుర స్కూల్ లలో ఏర్పాటు చేసిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున 500 మీటర్ల లోపు ఎవరు కూడా గుమి కూడా వద్దని సూచించారు.సిపి గారు వెంట పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్, మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపీఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు గోదావరిఖని ఏసిపి రమేష్ పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ,మంచిరాల ఏసిపి ఆర్ ప్రకాష్, ఏ ఆర్ ఏసీపీ సురేంద్ర, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, పెద్దపెల్లి సిఐ కృష్ణ మంచిర్యాల ఇన్స్పెక్టర్ బన్సీలాల్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, ఎస్ఐ లు ఉన్నారు.

# రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి...

**రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి**
**వరి ధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలి**
**సనప పొమ్మయ్య,అఖిల భారత రైతు కూలీ సంఘం ఏ ఐ కె ఎమ్ ఎస్ రాష్ట్ర నాయకులు**






**మహబూబాబాద్ /గార్ల /జూన్ 9/అక్షరం న్యూస్...**

రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ, రైతులకు ఇచ్చిన హామీని యుద్ధ ప్రాతపదికన అమలు చేయాలని, రైతాంగాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకె ఎమ్ఎస్ రాష్ట్ర నాయకులు సనప పొమ్మయ్య డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో సంఘం జిల్లా నాయకులు వంగూరి వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన రైతు సదస్సులో సనప పొమ్మయ్య మాట్లాడుతూ,నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను మార్కెట్ లోకి రాకుండా అరికట్టాలని అన్నారు.నాణ్యమైన,మేలైన విత్తనాలను 75 శాతం సబ్సిడీ పై రైతులకు సకాలంలో ప్రభుత్వమే నేరుగా అందజేయాలని,రైతు పండించిన అన్ని పంటకు గిట్టుబాటు ధరను ప్రభుత్వం ప్రకటించి నేరుగా కొనుగోలు చేయాలని అన్నారు.రైతాంగ ఆత్మహత్యలను నివారించాలని,రైతు బీమా పథకాలను, రైతు డెవలప్మెంట్ కొరకు పాటుపడాలని డిమాండ్ చేశారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ దేశానికి రైతే వెన్నుముక అని పాలక ప్రభుత్వాలు ఎన్నో గొప్పలు చెప్పినప్పటికీ రైతు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించడం, గిట్టుబాటు ధర ఇవ్వడంలో నిమ్మకు నీరెత్తనట్టుగా వ్యవహరిస్తుందని అన్నారు.రైతు లేనిదే రాజ్యం లేదు అనేది నగ్నసత్యం కానీ రైతును పట్టించుకునే ప్రభుత్వాలే ఈరోజు వరకు లేకపోవడం శోచనీయం అన్నారు.అనేక ప్రభుత్వాలు మారిన రైతుల బ్రతుకుల్లో ఎలాంటి మార్పు లేదని రైతు పరిస్థితి అగోమ్యగోచరంగా తయారయ్యాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను విస్మరించి రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి రైతు నడ్డి విరుస్తూ రైతులను పెట్టుబడుదారులైన ఆదాని, అంబానీకి తాకట్టు పెట్టడం కోసం పెట్టుబడిదారుల పాద సేవకు ఊడిగం చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలన కొనసాగుతుందని అన్నారు. నేడు రైతు అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని ఉంది అన్నట్లుగా పాలక ప్రభుత్వాలు రైతుని బలవంతపు మరణాల వైపు నెట్టుతున్నారని, పాలకవర్గాలపై ధ్వజమెత్తారు. కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తు ప్రణాళికను రూపొందించుకొని రైతాంగ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోసిపిఐ( ఎం ఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్ పుల్లన్న,జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె మదార్, జిల్లా నాయకులు
ఎండి షర్ఫుద్దీన్,ఉపేందర్, ఆరేం కోటమ్మ,కేదాసు భాస్కర్, ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా నాయకులు నల్లబోతుల వెంకటేశ్వర్లు,బత్తిని సర్వయ్య, శ్రీను, ఎల్లయ్య, జయరాజు, బక్కయ్య,పెనక లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా టీజీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష.

### 483 మంది హాజరు,117 మంది గైర్హాజరు.

నాగర్ కర్నూల్/తెలకపల్లి/జూన్ 9 (అక్షరం న్యూస్)

మండల కేంద్రంలో ఆదివారం అత్యంత ప్రగడ్బందీగా నిర్వహించిన టీజీ పి ఎస్ సి గ్రూప్1 ప్రిలిమీనరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల సెంటర్లో 288 మంది అభ్యర్థులగాను231 మంది హాజరు కాగా 57 మంది గైరాజరైనట్లు వారు తెలిపారు. గోవర్ధన్ రెడ్డి డిగ్రీ కళాశాల సెంటర్లో 312 మంది అభ్యర్థులకుగాను252 మంది హాజరు కాగా 60 మంది గైరాజరైనట్లు తెలిపారు. మొత్తం 2 సెంటర్లలలో 600 మంది అభ్యర్థులకు483 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా 117 మంది అభ్యర్థులు గైర్హాజరు అయినట్లు వారు తెలిపారు. పరీక్ష నిర్వహణ ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు పరీక్షా సెంటర్ల నిర్వాహకులు తెలిపారు. పరీక్ష నిర్వహణకు సహకరించిన పోలీస్ శాఖ, ఆరోగ్య శాఖ మరియు పరీక్ష నిర్వహణ సిబ్బందికి వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సెంటర్ల , డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, పరీక్ష అడ్వైజర్లు, చీఫ్ సూపరిండెంట్ లు, పోలీస్ అధికారులు సిబ్బంది, హెల్త్ సిబ్బంది, నిర్వాహకులు తిరుపతయ్య, వి రాజ మహేందర్ రెడ్డి, ఎం ప్రకాష్ రెడ్డి, ఎస్ సందీప్ కుమార్, ఇన్విజిలేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## పాము కాటుకు గురైన మహిళ పరిస్థితి విషమం



**పెద్దపల్లి రూరల్ జూన్ 9 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలంలో రాగినేడు గ్రామానికి చెందిన పడాల రజిత(30) పాముకాటుకు గురైంది శనివారం రాత్రి 2 గంటల సమయంలో చోటుచేసుకుంది. రజిత కుటుంబ సభ్యులు ఇంటి ముందు నేలపై పడుకొని నిద్రపోతున్న సమయంలో పామును గమనించక చేయి పడడంతో చెయి పై కాటు వేసింది. ఆమె వెంటనే భర్త వీరయ్యకు చెప్పడంతో స్థానిక ఓ ఆర్ఎంపీ వద్దకు తీసుకువెళ్లారు. వైద్యుడు పెద్దపల్లికి ప్రభుత్వ ఆసుపత్రి తీసుకుపోమని చెప్పగా అక్కడ్నుంచి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్యులు 24 గంటలు గడిస్తే గాని ఏం చెప్పలేము అని చెప్పారు.

## గాయపడ్డ గీత కార్మికుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**పెద్దపల్లి రూరల్ జూన్ 9 అక్షరం న్యూస్**



పెద్దపల్లి మండలం లోని గురాంపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు పోశాల కుమారస్వామి గత బుధవారం రోజున వృత్తి రీత్యా తాటిచెట్టు పై నుండి పడి పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతుండగా, పెద్దపల్లి గోపా జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం గౌడ్ భాధితున్ని పరామర్శించాడు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా ఎక్స్ గ్రేసియా ఇప్పించి భాధితుని కుటుంబాన్ని ఆదుకోవాలని సంబంధిత అధికారులను కోరాడు. మారేడుగొండ గౌడ సంఘం అధ్యక్షులు సిరిశెట్టి వీరేశం, కొయ్యడ బాపుగౌడ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఎన్నో జ్ఞాపకాలు, ఎన్నెన్నో సరదాలు, అలనాటి చేసిన చిలిపి పనులు నెమరేసుకున్న పూర్వ విద్యార్థులు...**



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 9/అక్షరం న్యూస్...**

మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1983-84 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. నలభై సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఆనందోత్సవంతో కలయిక నిర్వహించుకున్నారు. చాలా రోజుల తరువాత ఒకరినొకరు కలుసుకొని యోగ క్షేమాలు తెలుసుకొని ఎంతో సంబరపడ్డారు. ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఎన్నో జ్ఞాపకాలు, ఎన్నెన్నో సరదాలు, అలనాటి చేసిన చిలిపి పనులు, కలబడిన కలహాలు, వాదనలు, అలనాటి మధురమైన స్నేహబంధం గురించి నెమరేసుకున్నారు.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు వడ్లమూడి దుర్గాప్రసాద్, వి. మహేష్, జి. రాఘవేంద్ర రావు, షేక్ బుడాన్, లక్ష్మీనారాయణ, గట్టు భాస్కర్, గోరంట్ల రామారావు, దయాకర్, నీరజ, భారతి, ఉషారాణి, శ్రీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సదరం స్లాట్ బుకింగ్ డిఆర్ డిఓ ఆర్.రవీందర్

**పెద్దపల్లి టౌన్ జూన్ 09 అక్షరం న్యూస్**

దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం జూన్ 10న సోమవారం ఉదయం 11-35 గంటల నుండి మీ- సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని మానసిక అంగ వైకల్యం బుద్ధి మాన్యం ఉన్న వారు జూన్ 13న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు దృష్టి లోపం వినికిడి లోపం ఉన్నవారు జూన్ 20న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు శారీరక అంగ వైకల్యం గలవారు జూన్ 27నాటి క్యాంప్ స్లాట్ కొరకు జూన్ 10న ఉదయం 11-35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారులు మీసేవ సదరం స్లాట్ బుకింగ్ రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను తీసుకొని రావాలని డి.ఆర్.డి.ఓ. ఆర్.రవీందర్ తెలిపారు.

## గ్రూప్ -1పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్...

**144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలి**








**మహబూబాబాద్ /గార్ల /జూన్ 9/అక్షరం న్యూస్...**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గ్రూప్ -1పరీక్ష కేంద్రాలను సందర్శించి, పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేసిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్. పరీక్ష నిర్వహణ తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలనీ, వంద మీటర్ల లోపు గుంపులుగా ఎవరిని ఉంచకూడదని ఆదేశించారు.

## ప్రశాంతంగా జరిగిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -09 అక్షరం న్యూస్**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.ఆదివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ జిల్లా కేంద్రంలో గ్రూప్ -1 పరీక్ష నిర్వహిస్తున్న పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ట్రినిటీ, మథర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలను, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ మథర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, పెద్ద కల్వలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షా సెంటర్ లో హాజరైన అభ్యర్థుల బయో మెట్రిక్ హాజరు వివరాలను అడిగి తెలుసుకొని, అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్షా రాసే విధంగా, సమయం తెలిసే విధంగా ప్రతి అరగంట సమయానికి బెల్, చివరి 30 నిమిషాలు ఉన్నప్పుడు అలారం బెల్ మోగే విధంగా చూడాలని తెలిపారుజిల్లాలో మొత్తం 14 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన గ్రూప్ -1 పరీక్షకు మొత్తం 6098 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 4737 మంది విద్యార్థులు హాజరు కాగా, 78 శాతం హాజరు నమోదు అయినట్లు, మిగిలిన 1361 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు.పరీక్ష ముగిసిన పరీక్ష అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ పర్యవేక్షణలో హైదరాబాదు నుండి వచ్చిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులకు సంబంధిత పరీక్షా మెటీరియల్ ను అందించారు.

## అద్దె వాహనాల యజమానుల న్యాయమైన సమస్యలు పరిష్కరించండి

**-మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 09 అక్షరం న్యూస్:**

సింగరేణిలో 11 డివిజన్లో స్ట్రైక్ లో ఉన్న అద్దె వాహనాల యజమానుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఆదివారం ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు హైదరాబాద్ లోని సింగరేణి సి ఎండి బలరాం నాయక్ తో సమావేశమై సమస్య పరిష్కరించాలని కోరిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్.సింగరేణి వ్యాప్తంగా సింగరేణి భూ నిర్వాసిత అద్దె వాహనాల యజమానులు గత సమస్యల గురించి గత సంవత్సర కాలంగా విన్నవించుకుంటున్న ఆ సమస్య పరిష్కారం కాకపోగా ఈ నెల 5వ తారీఖు కొత్తగూడెంలో సింగరేణి డైరెక్టర్ ని కలిసి సమస్య గురించి చర్చలు జరపగా వారు సానుకూలంగా స్పందించకపోవడంతో ఆరోజు నుండి వారు సమ్మెకు దిగడం జరిగింది. ఆదివారం తొట్ల తిరుపతి యాదవ్ సారథ్యంలో 11 సింగరేణి డివిజన్ల సింగరేణి భూనిర్వాసిత వాహనాల యజమానులతో సింగరేణి సీ ఎండీ బలరాం నాయక్ తో సమావేశం ఏర్పాటు చేసి ఆ సమస్య గురించి వివరించి పరిష్కారం చేసే విధంగా ఆలోచన చేయాలని కోరగా వారు వెంటనే సానుకూలంగా స్పందించి ఆ యజమానుల సమస్యను పరిష్కరిస్తామని తెలుపడం జరిగింది. సింగరేణి భూనిర్వాసిత యజమానులు మంథని బ్లాక్ కాంగ్రెస్ నాయకునికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదే వాహనాన యజమానులు డ్రైవర్లు పాల్గొన్నారు.



# నౌకాదళానికి వికారాబాద్ అడవి..



### వీఎల్‌ఎఫ్ స్టేషన్ పనులు ప్రారంభం
### వీఎల్‌ఎఫ్ స్టేషన్ కోసం ఏర్పాటు
### ప్రభుత్వం కేటాయించిన స్థలంలో సరిహద్దుల పనులు ప్రారంభం

హైదరాబాద్, జూన్ 9: వికారాబాద్ అడవిలో భారత నౌకాదళం దేశంలోనే రెండో వీఎల్‌ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నది. పూడూరు మండలంలో ఏర్పాటు చేయనున్న ఈ స్టేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం వికారాబాద్ జిల్లా దామగుండం రక్షిత అటవీ ప్రాంతంలో 2,901 ఎకరాల అటవీభూమిని నేవీకి కేటాయించింది. తాజాగా ఆ భూమిని నౌకాదళం తమ అధీనంలోకి తీసుకున్నది. ఈ ప్రాంతం చుట్టూ సరిహద్దులు ఏర్పాటుచేసే ప్రక్రియను ప్రారంభించింది. 2027 చివరి నాటికి వీఎల్‌ఎఫ్ నిర్మించాలన్నది లక్ష్యం. వీఎల్‌ఎఫ్ స్టేషన్ కోసం తీసుకున్న అటవీభూముల చుట్టూ 27 కిలోమీటర్ల మేర నౌకాదళం నూతన రహదారిని నిర్మించనున్నట్టు సమాచారం.

దామగుండం రిజర్వ్ ఫారెస్టు మధ్యలోంచి ప్రస్తుతం రోడ్డు సౌకర్యం ఉన్నది. వీఎల్‌ఎఫ్ స్టేషన్ నిర్మాణం నేపథ్యంలో భద్రతాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా రాకపోకల విషయంలో మార్పులు చేయనున్నట్టు తెలిసింది. దామగుండం రక్షిత అటవీ ప్రాంతంలో భారీ సంఖ్యలో వన్యప్రాణులు ఉన్నాయి. ఈ అడవిలో 700 వరకు జింకలు ఉన్నట్టు అటవీశాఖ అంచనా వేస్తున్నది. వీటితోపాటు అడవి పందులు, కుందేళ్లు వంటివి కూడా ఉన్నాయి. ఇన్నాళ్లు అటవీశాఖ సంరక్షణలో ఉన్న ఈ ప్రాంతం ఇప్పుడు నౌకాదళం ఆధీనంలోకి వెళ్లింది. దీంతో వన్యప్రాణుల సంరక్షణ అనేది కీలకంగా మారింది. వికారాబాద్ అడవిలో వీఎల్‌ఎఫ్ సెంటర్ ఏర్పాటుకు భూమిని కేటాయించడాన్ని నిరసిస్తూ పరిసర ప్రాంతాల ప్రజలు ఆందోళలు చేసినప్పటికీ, ఈ ప్రక్రియ ముందుకే సాగుతుండటం గమనార్హం.

# మాతృభాషల్లోనూ నీట్‌గా రాసేస్తున్నారు..

### ఆరేండ్లుగా పలు భాషల్లో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య
### గుజరాతీ, బెంగాలీ, తమిళంలోనే అధికం



హైదరాబాద్, జూన్ 9 : మాతృభాషల్లోనూ నిర్వహిస్తున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)కు విద్యార్థుల నుంచి స్పందన పెరుగుతుంది. ముఖ్యంగా గుజరాతీ, బెంగాలీ, తమిళభాషల్లో అత్యధికులు నీట్‌ను రాస్తున్నారు. 2019 నుంచి ఇంగ్లిష్, హిందీతో పాటు అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మరాఠీ, మలయాళం, ఒడియా, తమిళం, తెలుగు, ఉర్దూ భాషల్లోనూ నీట్‌ను నిర్వహిస్తున్నారు. అప్పటి నుంచి బెంగాలీలో రాసే వారి సంఖ్య పదింతలు పెరిగింది. హిందీలో రాసేవారి సంఖ్య రెట్టింపైంది. గుజరాతీలో 58వేల మంది రాశారు. తమిళంలో 2019లో కేవలం వెయ్యి మంది మాత్రమే రాయగా, ఈఏడాది ఏకంగా 36వేల పైచిలుకు విద్యార్థులు రాశారు. 2019లో తెలుగులో 700 మంది ఉంటే ఈఏడాది 1,684 మంది హాజరయ్యారు. మాతృభాషాభిమానం అధికంగా ఉండే తమిళులు తమ భాషలో రాసేందుకు ఇష్టపడుతున్నారు.

మనోళ్లు అంతంతే..

తెలుగులో నీట్ రాసేందుకు విద్యార్థులు అంతగా ఆసక్తి చూపడంలేదు. 2019 నుంచి 2024 వరకు ఏటా రెండువేలు దాటడంలేదు. తెలుగుతో పాటు ఉర్దూ ఒడియా, పంజాబీ, మలయాళం, కన్నడ, మరాఠీ భాష ల్లో స్పందన అంతంతమాత్రంగానే ఉంది. ఇటీవలి కాలంలో ఇంగ్లిష్ మీడియంలో చదివినవారే ఎక్కువుంటున్నారు. ఈ నేపథ్యంలోనే మనోళ్లు ప్రాంతీయభాషలపై ఆసక్తి చూపించడం లేదని నిపుణులు పేర్కొంటున్నారు.

# రైతుకు భరోసా ఇవ్వండి

వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బోనస్‌పై ప్రభుత్వాన్ని నిలదీస్తాం: హరీశ్
షరతులు లేకుండా రైతు భరోసా అందించాలి
ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి
వ్యవసాయంపై కాంగ్రెస్ సర్కారుకు చిన్నచూపు
పామ్ దిగుమతిపై కేంద్రం కస్టమ్ డ్యూటీ పెంచాలి
మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ విధానం ఏమిటో స్పష్టం చేయాలి. షరతులు లేకుండా ఎకరానికి రూ.7,500 చొప్పున రైతు భరోసా నిధులు విడుదల చేయాలి. ఎన్నికల కోడ్ ముగిసింది కాబట్టి ప్రజా సమస్యలు, రైతు సమస్యలపై దృష్టి పెట్టాలి. జనుము, జీలుగ, పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలి.

సిద్దిపేట అర్బన్, జూన్ 9: అన్నదాతకు తక్షణమే రైతు భరోసా కింద పంట పెట్టుబడి సాయం అందించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో ఆదివారం ఆయిల్‌పామ్ రైతులు మొదటి పంట గెలలు కోసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల పంట బోనస్ అమలు కోసం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రైతుల తరపున బీఆర్ఎస్ పోరాడుతుందని పేర్కొన్నారు. వానకాలం వచ్చినా పంట పెట్టుబడి సాయంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించడమే లేదని విమర్శించారు.

రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ విధానం ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.7,500 చొప్పున రైతు భరోసా నిధులు విడుదల చేయాలని కోరారు. ఎన్నికల కోడ్ ముగిసినందున ప్రజా సమస్యలపై, రైతు సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. జనుము, జీలుగ, పచ్చిరొట్ట విత్తనాలు దొరకడం లేదని రైతులు ఆందోళనకు దిగుతున్నారని, వ్యవసాయం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని విమర్శించారు. వెంటనే రాష్ట్రమంతా పచ్చిరొట్ట విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

ఆయిల్‌పామ్ రైతుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం క్రాప్ మెయింటెనెన్స్ కింద సంవత్సరానికి రూ.4,200 చొప్పున పామాయిల్ రైతులకు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని పూర్తిగా నిలిపివేసిందని తెలిపారు. వెంటనే ఆ నిధులను విడుదల చేయాలని, డ్రిప్ కంపెనీలకు ఇవ్వాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన విధంగా మొక్కల కోసం ఇచ్చే సబ్సిడీని విడుదల చేయాలని కోరారు. పామాయిల్‌కు కస్టమ్ డ్యూటీని పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం కండ్లు తెరవాలి

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కండ్లు తెరవాలని హరీశ్‌రావు హితవు పలికారు. రైతులు పండించిన అన్నిరకాల వడ్లకు క్వింటాకు రూ.500 చొప్పున పంట బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బోనస్‌పై మంత్రులు తలోమాట మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అన్నిరకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని, రైతులను దగా చేయవద్దని కోరారు. అక్కెనపల్లిలో పామాయిల్ రైతులు మొదటి మొక్కను తనతోనే నాటించారని, మొదటి గెలను కూడా తనతోనే తీయించడం సంతోషంగా ఉన్నదని హరీశ్‌రావు సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాధాకృష్ణశర్మ, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు కోల రమేశ్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు లింగంగౌడ్, ఎడ్ల సోమిరెడ్డి, వెంకట్‌రెడ్డి, కిష్టారెడ్డి, సారయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

# మా ధాన్యం కొనేదెప్పుడు?..



మల్హర్, జూన్ 9: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం ఎడ్లపల్లిలోని డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆదివారం ఆందోళనకు దిగారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం సేకరణ సక్రమంగా జరగడం లేదంటూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తేమ ఉన్నదని, లారీలు రావడం లేదనే కారణాలతో వడ్లు కొంటలేరని ఆరోపించారు. ఇప్పటికే వర్షాలతో మూడు, నాలుగుసార్లు ధాన్యం తడిసి ముద్దయిందని ఆవేదన వ్యక్తంచేశారు. నిర్వాహకులు బస్తాకు 4 కిలోల చొప్పున తరుగు తీస్తున్నారని అన్నారు. ఓ వైపు వర్షం వస్తుందేమోనని రోజూ భయపడాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. కేంద్రం నిర్వాహకుడే దళారిగా మారి క్వింటాల్‌కు రూ.1,900 చొప్పున కొనుగోలు చేస్తున్నాడని విమర్శించారు. ప్రభుత్వ గిట్టుబాటు ధర రూ.2,200 ఉండగా, రూ.1,800 నుంచి రూ.1,900కు అమ్ముకోవడానికి సిద్ధమవుతున్నామని, మరికొందరు ఇప్పటికే అమ్ముకున్నారని చెబుతున్నారు. ఈ నిరసనలో రైతులు తోట సమ్మక విమల, రమ, రమక, నీలమ్మ, తిరుపతి, సమ్మయ్య, చంద్రయ్య, రాజసమ్మయ్య, బుచ్చన్న, రవీందర్ పాల్గొన్నారు.

నెల రోజులైనా నా వడ్లు కొనలే..

నేను 200 ధాన్యం బస్తాలను నెల రోజుల కిందట కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన. నిర్వాహకులు ధాన్యం వైపు కన్నెత్తి కూడా చూడలే. దీంతో బయట ప్రైవేటు వ్యక్తులకు క్వింటాల్‌కు రూ.1,800 చొప్పున అమ్ముకున్న. కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకుంటలేరు.

# ఆర్‌ఆర్‌ఆర్‌కు రుణబంధం..

### అప్పుల కోసం ప్రభుత్వం తంటాలు!
### భూసేకరణకు తప్పని రుణ సేకరణ
### రైతులకు పరిహారం చెల్లించాకే టెండర్లకు అవకాశం..

హైదరాబాద్, జూన్ 9: కేంద్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం ప్రకారం రోడ్డు నిర్మాణ ఖర్చు పూర్తిగా కేంద్రమే భరించనుండగా, భూసేకరణ ఖర్చులో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం సగం భరించాల్సి ఉంది. దీంతో భూసేకరణకు రాష్ట్ర వాటాకింద రెండున్నర నుంచి మూడు వేల కోట్ల వరకూ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తేనే ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్టు ముందుకు సాగుతుంది. అయితే రోడ్డు నిర్మాణానికి ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజించి పనులు చేపడుతున్నందున ముందుగా ఉత్తర భాగాన్ని చేపడుతున్నారు. ఉత్తర భాగంలో 158.65కిలోమీటర్ల రోడ్డు కోసం సుమారు 4600ఎకరాలు సేకరించాల్సి ఉండగా, అందులో ఇప్పటికే 3.5వేల ఎకరాల సేకరణ పూర్తయింది. మిగిలిన 1000ఎకరాల్లో సుమారు 200ఎకరాలు అటవీభూమి ఉంది.

అటవీభూమికి బదులుగా మరోచోట అటవీశాఖకు భూమి ఇచ్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే సంసిద్ధత వ్యక్తం చేయడంతోపాటు వివిధ జిల్లాల్లో భూములను గుర్తించింది. అలాగే, సేకరించిన భూమికిగాను రాష్ట్రవాటా కింద చెల్లించాల్సిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారుల అథారిటీకి చెల్లించాల్సి ఉంది. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు నిధుల వేటలో పడింది. రోడ్డు నిర్మాణానికి రుణం ఇస్తాం కానీ భూ సేకరణ కోసం రుణం ఇచ్చే అవకాశం లేదని బ్యాంకులు స్పష్టం చేసినట్టు సమాచారం. దీంతో రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా హడ్కో నుంచి రుణం సేకరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. అయితే, హడ్కో నుంచి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ. 8000కోట్లు కోరగా, అందులో రూ. 3000కోట్లు ఇప్పటికే మంజూరు చేసింది. తాజాగా ఆర్‌ఆర్‌ఆర్‌కు కూడా రుణం కావాలని ప్రభుత్వం కోరుతున్నది. దీనిపై హడ్కో ఏ విధంగా స్పందిస్తుందనేది తెలియాల్సివుంది.

కోర్టు కేసుతో నిలిచిన ఉత్తర భాగం భూసేకరణ

వాస్తవానికి భూసేకరణకు అయ్యే మొత్తం ఖర్చును ఒకేసారి చెల్లించాలని జాతీయ రహదారుల అథారిటీ కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున దశలవారీగా చెల్లిస్తామని అధికారులు తెలిపారు. కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి జరిపిన చర్చలు ఫలప్రదం కావడంతో దశలవారీగా చెల్లించేందుకు కేంద్రం సమ్మతించింది. దీంతో ముందుగా ఉత్తర భాగం రోడ్డు నిర్మాణానికి అవసరమయ్యే సుమారు రెండున్నర వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఉత్తర భాగంలో దాదాపు 80శాతం వరకూ భూసేకరణ పూర్తికావడంతో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లిస్తే టెండర్ల ప్రక్రియ చేపట్టే అవకాశం కలుగుతుంది. అలాగే, మిగిలిన 20శాతం భూసేకరణ కూడా త్వరితగతిన చేపట్టాల్సి ఉంటుంది. అయితే, రాయగిరి ప్రాంతంలో రైతులు భూసేకరణకు వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించంతో కోర్టు స్టే విధించింది. దీంతో అక్కడ భూసేకరణను నిలిపివేశారు. ప్రస్తుతం అక్కడ భూసేకరణ చేయాలంటే రైతులను ఒప్పించడమో లేక అలైన్‌మెంటులో స్వల్పంగా మార్పులు చేయడమో చేయాల్సివుంది.

# రామోజీకి కడసారి వీడ్కోలు

### అశ్రునయనాలతో రామోజీరావు అంతిమయాత్ర
### ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
### ఫిలింసిటీలోని స్మృతివనంలో అంతిమ సంస్కారాలు
### రాజకీయ, సినీరంగాల ప్రముఖులు, అభిమానుల నివాళి

రంగారెడ్డి, జూన్ 9 : బహుముఖ ప్రజ్ఞాశాలి, అక్షర సేనాని, రామోజీ గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావుకు అశేష ప్రజానీకం అశ్రునయనాలతో అంతిమవీడ్కోలు పలికింది. ఆదివారం రామోజీ ఫిలింసిటీలోని స్మృతివనంలో ఆయన అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి. శనివారమంతా ప్రజల సందర్శనార్థం రామోజీ ఫిలింసిటీలోని కార్పొరేట్ కార్యాలయంలో ఉంచిన రామోజీరావు భౌతికకాయాన్ని ఆదివారం ఉదయం ఫిలింసిటీలోని ఆయన నివాసానికి తరలించారు. కడసారి చూసేందుకు రాజకీయ, సినీ, వివిధ రంగాల ప్రముఖులు, అభిమానులు, కవులు, కళాకారులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, బంధువులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కన్నీటి నివాళులర్పించారు. ఆదివారం ఉదయం 10 గంటలకు అంతిమయాత్ర ప్రారంభమైంది. రామోజీ పార్థివదేహాన్ని వైకుంఠరథంపైకి చేర్చే సందర్భంలో కుటుంబసభ్యులు భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతమయ్యారు. రథంపై రామోజీ కుమారుడు, ఈనాడు ఎండీ సీహెచ్ కిరణ్, కోడళ్లు శైలజా కిరణ్, విజయేశ్వరి, మనవరాళ్లు సహరి, బృహతి, దివిజ, కీర్తి సోహాన, మనవడు సుజయ్, ఇతర కుటుంబసభ్యులు ఉన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, కేంద్ర మాజీ మంత్రి సుజనాచౌదరి తదితరులు రథంపై ఉండి స్మృతివనానికి వచ్చారు. అశేష జనవాహిని వెంట రాగా అంతిమయాత్ర ఉదయం 11 గంటలకు స్మృతివనానికి చేరుకుంది.

ప్రముఖుల నివాళి

రామోజీరావు అంత్యక్రియలకు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రముఖులు తరలివచ్చారు. స్మృతివనం వద్ద చంద్రబాబునాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మణి నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబునాయుడు రామోజీరావు పాడెను మోశారు. దహన సంస్కారాలు పూర్తయ్యేదాకా అక్కడే ఉన్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, బీజేపీ ఎంపీలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, మల్‌రెడ్డి రంగారెడ్డి, వివిధ పార్టీల నాయకులు నామా నాగేశ్వర్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, నలమోతు భాస్కర్‌రావు, వీ హనుమంతరావు, మోత్కుపల్లి నర్సింహులు, దేవేందర్‌గౌడ్, మర్రి శశిధర్‌రెడ్డి, దేవినేని ఉమ, తీగల కృష్ణారెడ్డి, సినీరంగ ప్రముఖులు మురళీమోహన్, సురేశ్‌బాబు, బోయపాటి శ్రీను తదితరులున్నారు.



# కూనంనేని సమక్షంలో సిపిఐ లో భారీ చేరికలు

- **పజా సమస్యల పరిస్కారంకోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధం....**
- **నియోజకవర్గంలో సిపిఐని తిరుగులేని శక్తిగా నిలుపుతా....**
- **పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ప్రజలకోసం పనిచేయండి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.09/ అక్షరం న్యూస్ : ప్రజా సమస్యల పరిస్కారంకొసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధమని, నియోజకవర్గంలో సిపిఐని తిరుగులేని శక్తిగా నిలుపుతానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమక్షంలో 19,12 వార్డు మున్సిపల్ కౌన్సిలర్లు విజయలక్ష్మి, బండి నరసింహారావుతో పాటు మరో 100 కుటుంబాలు ఆదివారం కూనంనేని సమక్షంలో సీపీఐ లో చేరారు. వీరికి కూనంనేని ఎర్రకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు సిపిఐ పార్టీ అండదండగా ఉండి వారి సమస్యలను తీర్చడంలో ముందుంటుందని, సిపిఐ అనునిత్యం ప్రజల పక్షాన నిలబడుతుందని హామీచ్చారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ మొదటి నుండి కార్మిక, కర్షక వర్గాల సమస్యలు తీర్చడంలో ముందుంటుందని ఆయన అన్నారు. పదవులకోసం కాకుండా ప్రజలకోసం పనిచేసి ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. నియోజకవర్గంలో సీపీఐని తిరుగులేని శక్తిగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం శాసనసభ్యులు కూనంనేని ని మున్సిపల్ కౌన్సిలర్లు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, దుర్గారాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వంగా వెంకట్, మునిగడప వెంకటేశ్వర్లు, గెద్దడి నగేష్, భూక్య శ్రీనివాస్, ఫహీం,



వార్డు కౌన్సిలర్లు యూసుఫ్, మాచర్ల శ్రీనివాస్, విజయ్, దుర్గ, నాయకులు లగడపాటి రమేష్, రమణమూర్తి, కిష్టఫర్, గోపికృష్ణ, ప్రభాకర్, ఎరకాల రామారావు, నేరేళ్ళ రమేష్, గుత్తులు శ్రీనివాస్, ముదేత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం








- **అపూర్వం... పూర్వ విద్యార్థుల సమ్మేళనం..**
- **రాంబాగ్ శ్రీనికేతన్ హై స్కూల్ 2004-05 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల సమ్మేళనం.**
- **హజరైన అప్పటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు**

- **రాంబాగ్‌లోని శ్రీనికేతన్ హై స్కూల్‌లో నిర్వహించిన పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు.**

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 09/ అక్షరం న్యూస్ :

అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం అని శ్రీనికేతన్ హై స్కూల్ పూర్వ విద్యార్థులు అన్నారు. అత్తాపూర్ డివిజన్ రాంబాగ్‌లోని శ్రీనికేతన్ హై స్కూల్‌లో 2004%-%05 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. 20 సంవత్సరాల తరువాత అప్పటి ఉపాధ్యాయులను సమ్మేళనానికి ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. దాదాపు 120 మంది పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాల అనంతరం అందరు ఒక్క చోట కలవడంతో కబుర్లు చెప్పుకుంటూ, చిలిపి చేష్టలు, తీపి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. సంతోషాన్ని పంచుకోని ఆనందంగా గడిపాడు. ఆడిపాడి ఆనాటి రోజులను మరోసారి గుర్తు చేసుకోని చదువుకునే రోజుల్లో ఎంత ఉల్సాసంగా ఉండేవారమని ముచ్చటించుకున్నారు. అప్పట్లో చదువుకున్న వారు ప్రస్తుతం వ్యాపారాలు, తదితర వృత్తుల్లో ఉండి ఆనందంగా ఉన్నామని అప్పుడు విద్యాబుద్ధులు నేర్పింపచిన ఉపాధ్యాయులకు వివరించారు. రానున్న రోజుల్లో మరింత ఆనందోత్సవాల మధ్య అనుకున్న లక్ష్యాలను సాధించుకోని మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యాపార భాగస్వామితో వివాదాల నేపథ్యంలో వ్యాపారి కిడ్నాప్

## అప్రమత్తతో వ్యవహరించి వ్యాపారిని కాపాడిన నార్సింగి పోలీసులు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 09/ అక్షరం న్యూస్ : వ్యాపార లావాదేవీల నెలకొన్న వివాదం నేపథ్యంలో ఓ వ్యాపారిని వ్యాపార భాగస్వామి కిడ్నాప్ చేసేందుకు యత్నించారు. పోలీసుల అప్రమత్తతతో బాధితుడ్ని కిడ్నాపర్ల నుంచి కాపాడారు. ఈ సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నార్సింగి ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లా నందికొట్కూరు గ్రామానికి చెందిన శేషు వర్ధన్ రెడ్డి (38) నగర శివారు గండిపేట్ మండల పరిధిలోని హైదర్ షాకోట్ ఫోర్ టు వ్యూ అపార్ట్మెంట్లో ఉంటూ గోల్డ్ ఎలక్ట్రానిక్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో అతని వ్యాపార భాగస్వామి కర్నూలు జిల్లా ఎన్ఆర్ పేట్ ప్రాంతానికి చెందిన అందే క్రాంతి కుమార్ తో వ్యాపార ఆర్థిక లావాదేవీల్లో ఇరువురి మధ్య విభేదాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో శేషువర్ధన్ రెడ్డి క్రాంతికి కొంత నగదు చెల్లించాల్సి ఉందని




ఇరువురి మధ్య కొంతకాలంగా గొడవలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి నార్సింగి రోటరీ వద్ద మారుతి ఎస్ క్రాస్ వాహనం (టి ఎస్ 07 హెచ్ ఏ 1221) వాహనంలో శేషు వర్ధన్ ఉండగా అందే క్రాంతి అతని స్నేహితుడు కళ్లెపు సందీప్ (36) సహకారంతో శేషు వర్ధన్ ను కిడ్నాప్ చేశారు. కాగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు పరిశీలించారు. కారులో రక్తపు మరకలు ఉండడంతో కారులో ఉన్న ఫోనును తీసుకెళ్లారు. రాత్రి పది గంటల ప్రాంతంలో శేషువర్ధన్ భార్య అరుణ శేషువర్ధన్ ఫోనుకు కాల్ చేసి అడగడంతో జరిగిన విషయాన్ని పోలీసులు ఆమెకు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తును ప్రారంభించారు. సీసీ కెమెరాల ఆధారంగా క్రాంతి ప్రజా (ఏ పి 39 క్యుటి 9900) వాహనంలో కర్నూలు వైపు వెళ్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు మహబూబ్నగర్ జిల్లా అడ్డాకుల పోలీసుల సహకారంతో క్రాంతి వాహనాన్ని పట్టుకొని శేషు వర్ధన్ రెడ్డిని కాపాడారు. ఈ మేరకు క్రాంతి, కళ్లెపు సందీప్ లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.





# కారు ఎక్కిచెట్టును ఢీకొని ఐదుగురికి గాయాలు..

ఖమ్మం/ వైరా జూన్ 9 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా మండలం పాలడుగు గ్రామం సమీపంలో కారు బైక్ ను తప్పించబోయి అదుపుతప్పి చెట్టును కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు వ్యక్తులకు గాయాలయ్యాయి.. వివరాల్లోకెళితే.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా దాచేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రాతి హనుమంతరావు కుమారుడు శశి కుమార్ వివాహ నిశ్చితార్థానికి కుటుంబ సభ్యులుతో కలిసి పాల్వంచ వెళ్తుండగా వైరా మండలం పాలడుగు గ్రామ సమీపంలో బైకును తప్పించబోయి కారు అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న హనుమంతరావు కుటుంబ సభ్యులకు గాయాలయ్యాయి వెంటనే స్థానికులు ప్రమాద సంఘటనపై పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తులను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.





# బిఆర్ఎస్ పూర్తిగా చతికిల పడినట్లేనా ?

**పార్లమెంట్ ఫలితాల తరవాత కింకర్తవ్యం**

హైదరాబాద్,జూన్9 అక్షరం న్యూస్)

పార్లమెంట్ ఫలితాల తరవాత తెలంగాణలో బిఆర్ఎస్ పూర్తిగా చతికిల పడినట్లే. ఊతకర్ర పట్టుకుని లేద్దామన్నా లేవలేని పరిస్థితి. కనీసం ఒక్కసీటు కూడా దక్కించుకోలేక పోయారు. స్థానిక ఎన్నికల్లో ఎక్కడో ఒకచోట గెలిచినా పెద్దగా ఉపయోగం ఉండకపోవచ్చు. ప్రజల్లో గూడుకట్టుకున్న అసంతృప్తికి ఇవి అద్దం పట్టాయి. దీనికితోడు ఇక ముున్ముందు అక్రమాలకు సంబంధించిన కేసులు కూడా వెన్నాడనున్నాయి. పార్టీలో ఉన్న కేడర్ కూడా ఇప్పటికిప్పుడు నమ్మి వెన్నంటి నడిచేంతగా పరిస్థితలు ఉండవు. ఫోన్ ట్యాపింగ్, భూ ఆక్రమణలు, ధరణి దగుల్బాజీ వంటి అక్రమాలన్నీ ఇక తన్నుకు వస్తాయి. కాళేశ్వరం అవినీతి కళ్లకు కనిపిస్తోంది. దర్యాప్తు సంస్థలు ఇప్పటికే అవకతవకలు జరిగాయని ఘోషిస్తున్నాయి. ఈ సమసయంలో కాంగ్రెస్ను తిడుతుంటే కలసివచ్చేదేమీ లేదు. అలాగే ఆరోపణలకు సమాధానం ఇవ్వకుండా కదలలేని పరిస్థితి వస్తుంది. కేసుల నుంచి తప్పించుకునే వీలుండదు. తూఛ్ అని కొట్టి పారేయడానికి లేదు. కక్షసాధింపు చర్యలు అనడానికి కూడా లేదు. ఎందుకంటే అన్నీ కళ్లముందే

కనిపిస్తున్నాయి. అధికారులను నమ్ముకుని, స్వార్థాన్ని జోడించి చేసే పాలన ఇలాగే ఉంటుంది. ఇకపోతే కెసిఆర్ హయాంలో కూడా సిఎంఒలో కార్యదర్శిగా పని చేసిన రాజశేఖర్ రెడ్డి వ్యవహార శైలిపై కూడా ప్రస్తుతం రాజకీయ అధికార వర్గాల్లో దుమారం రేగుతున్నది. రాజశేఖర్ రెడ్డి కూడా కెసిఆర్ను ప్రజా ప్రతినిధులకు దూరం చేశారని, ఏనాడు వారు ప్రజా సమస్యలతో ప్రగతి భవన్‌కు వస్తే వారిని కెసిఆర్‌తో కలిసే అవకాశం కల్పించే వారు కాదని మాజీ ఎంఎల్ఎలు అంటున్నారు. తమ అధినేతను కలిసే అవకాశం



నిరాకరించడమే కాకుండా అపాయింట్‌మెంట్ పేరిట గంటల తరబడి నిరీక్షణకు గురి చేసేవాడని వారు చెబుతున్నారు. అధినేత భేటీకి ఈ అధికారే అడ్డుగా మారడంతో తమ సమస్యలే కాకుండా ప్రజా క్షేత్రంలోని నిజ సమస్యలు కూడా సిఎం దృష్టికి చేరేవి కాదని ఫలితంగా ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేసినా అధికారం కోల్పోవలసి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి సిఎం కెసిఆర్‌కు నీడలా ఉండేవారు. ఆయన కేంద్రంలో మంత్రిగా పని చేసినప్పుడు కూడా రాజశేఖర్ రెడ్డి కెసిఆర్ పేషీలో నిర్ణయాత్మక పాత్ర వహించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్‌కు చివరి దాకా వెన్నంటి ఉన్నారు. కాని ఇప్పుడు ఆయన వ్యవహార శైలిపై పలు రకాలుగా ఆరోపణలు వస్తున్నాయి. ఈ మూడు ప్రభుత్వాల పతనానికి సిఎంఒ అధికారుల వివాదాస్పద పాత్రనే పూర్తిగా కారణం కాకున్నా అనేక కారణాల్లో ఇదే బలమైన కారణమని వారు ఎన్నో సంఘటనలు ఉదహరిస్తూ చెబుతున్నారు. ఈ అనుభవాల ఫలితమో మరేమిటో గాని నాలుగో సారి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టబోతున్న నారా చంద్రబాబు నాయుడు ఎంపిల సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పరిపాలనకు కేంద్రమైన సిఎంఒలో బ్యూరోక్రాట్ల పాలన ఉండదని తానే అన్నీ ఇకపై చూస్తానని, వింటానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాననే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మారిన చంద్రబాబును చూస్తారని అంటున్నారు. నిజానికి ముఖ్యమంత్రులుగా ఉన్నవారు ప్రజల మనసెరిగి పాలన సాగించాలి. అధికారుల పాత్రెంతవరకు అన్నది నిర్దేశించుకోవాలి. లేకుంటే ప్రజల్లో అభాసు పాలు కావడమే గాకుండా ఓటమి చెందుతారని గుర్తించాలి.

# బయటపడుతున్న ధరణి అక్రమాలు

హైదరాబాద్,జూన్9( అక్షరం న్యూస్)

ధరణి పోర్టల్ చుట్టూ వివాదాలు సద్దు మణగలేదు. ధరణిని అడ్డం పెట్టుకుని చేసిన చేతివాటాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ప్రభుత్వ భూములను కిందిస్థాయిలో అధికారులు కూడా అమ్మేసుకున్నారు. గ్రామాల్లో ధరణితో తాము నష్టపోతున్నామంటూ ఆందోళనల చెందుతున్న వారి సంక్య పెరుగుతున్నాయి.ధరణితో కెసిఆర్, ఆయన అనుచరులు భూములను కాజేసిన వ్యవహారం మెల్లగా బయటపడుతోంది. తాజాగా రాంగారెడ్డి శంషాబాద్‌లో ప్రభుత్వ భూములను కాజేసిన తీరు ఆవ్చర్యం కలిగిస్తోంది. అయితే ధరణి మొదలు పెట్టినప్పటి నుంచే వివాదాలు, రైతుల ఆత్మహత్యల బెదిరింపులు, పంచాయితీలు, కొట్లాటలు నడిచాయి. అక్రమాలను పట్టించుకోని కెసిఆర్.. ధరణిపై విమర్శలు చేసే వారిని బంగాళాఖాతంలో విసిరేయాలని కెసిఆర్ స్వయంగా పిలుపునిచ్చారు. ఆయన ఎన్నికల ప్రచారం అంతా

ఇలాగే సాగింది. మొత్తంగా ధరణి పోర్టల్ వివాదం తెలంగాణలో పెను రాజకీయ ప్రకంపనలను రేపింది. కాంగ్రెస్ అధికారం చేపట్టాక కోదండరెడ్డి అధ్యక్షతన కమిటీ వేసింది. కమిటీ దీనిపై లోతుగా అధ్యయనం చేస్తోంది.

# తల్లాడ లో అక్రమ రేషన్ బియ్యం పట్టివేత..

ఖమ్మం/ తల్లాడ జూన్ 9 (అక్షరంన్యూస్)

టాస్కోర్స్ ఖమ్మం వారు, తల్లాడ ఎస్సై కొండలరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంద తల్లా డ రింగు సెంటర్ లో ఆదివారం వాహనములు తనిఖీ చేయుచుండగా ఖమ్మం నుండి కాకినాడకు లారీ నంబరు ఏపీ 16టీవై 6759గల దానిలో రేషన్ బియ్యం సుమారు 250క్వింటాళ్ల అక్రమంగా వెళ్లుచుండగా పట్టుకొని సివిల్ సప్లై ఖమ్మం వారికి అప్పగించారు. ఈ సందర్భంగా అనాలసిస్ రిపోర్ట్ వచ్చిన అనంతరం కేసు నమోదు చేయబడును. డ్రైవర్ బరిగెళ్ళ రాము45 సంవత్సరాలు. జగ్గయ్యపేట ఓనర్ తంగెళ్లపల్లి కిషోర్ నివాసం జగ్గయ్యపేట ఉంటున్నారని తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

# బిఆర్ఎస్‌కు కుంగదీసిన మెదక్

- అభ్యర్థి ఎంపికే రాంగ్ అంటున్న స్థానిక నేతలు
- కలెక్టర్‌గా వెంకట్రామి రెడ్డి తీరుపై ప్రజల్లో ఆగ్రహం
- అదే కొంపముంచిందంటున్న దిగువశ్రేణి నేతలు



మెదక్,జూన్9(అక్షరం న్యూస్)

వరుసగా గడచిన ఐదు పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొంది మెదక్ లోక్‌సభ నియోజకవర్గాన్ని తన కంచుకోటగా మార్చుకున్న బీఆర్ఎస్.. ఈ సారి ఎన్నికల్లో సైతం గెలుపొంది డబుల్ హ్యాట్రిక్ కొట్టి తమ కంచుకోటను ఎవరూ బద్ధలు కొట్టలేరని చాటాలని ఆశించింది. కానీ.. సీన్ రివర్స్ అయ్యింది. అయితే అభ్యర్థి ఎంపిక కూడా దెబ్బతీసిందని స్థానికంగా చర్చిస్తున్నారు. మెదక్‌లో మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని కాకుండా ఇతరులను నిలబెట్టి వుంటే ఫలితం వేరుగా ఉండేదని అంటున్నారు. కలెక్టర్‌గా వెంకట్రామి రెడ్డి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్‌ల విషయంలో రైతులకు తీరని అన్యాయం చేశారు. బలవంతంగా భూములు లాక్కున్నారు. ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేయించారు. ప్రజలు, రైతులు ఆందోలన చేసినా కేసులు పెట్టి జైళ్లకు పంపారు. ఇవన్నీకూడా బిఆర్ఎస్‌కు మైనస్‌గా మారాయి. అందుకే గజ్వేల్‌లో కూడా రఘునందన్ రావుకు మెజార్టీ వచ్చింది. మెదక్ ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి కొన్ని చోట్ల సరైన మెజార్టీ రాకపోవడంతో మెదక్ ఎంపీ సీట్‌ను కోల్పోయింది. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో, ఆరుచోట్ల బీఆర్ఎస్ గెలిచింది. ఆరుగురు ఎమ్మెల్యేలు ఉండడం, మొత్తం లోక్ సభ నియోజకవర్గ వ్యాప్తంగా 2.48 లక్షల మెజార్టీ లభించడంతో గెలుపు తమదే అన్న ధీమాలో గులాబీ పార్టీ ఉంది. కానీ అవి ఏవీ పనిచేయలేదు.

గులాబీ కంచుకోటగా పేరున్న మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. వరుసగా ఆరోసారి లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొంది డబుల్ హ్యాట్రిక్ కొట్టాలని ఆశించిన ఆ పార్టీకి ఓటర్లు ఝలక్ ఇచ్చారు. రాష్ట్రంలో మిగతా చోట్ల పరిస్థితి ఎలా ఉన్నా మెదక్ లో మాత్రం ఖచ్చితంగా గెలుస్తామన్న ధీమాలో ఆ పార్టీ ఉండగా, ఓటమి చవిచూడడమే కాక మూడో స్థానానికి పరిమితమైంది. ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆదరించి ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎమ్మెల్యేలను గెలిపించిన ఓటర్లు లోక్ సభ ఎన్నికల్లో మాత్రం వ్యతిరేక తీర్పునిచ్చారు. గత నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా.. మెదక్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరు చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారు. సంగారెడ్డి, పటాన్‌చెరు, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించగా, ఒక్క మెదక్ అసెంబ్లీ స్థానంలో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి రెండో స్థానంలో నిలిచారు. ఈ క్రమంలో లోక్ సభ ఎన్నికల్లో గెలుపు నల్లేరు మీద నడకే అన్న ధీమాలో బీఆర్ఎస్ ఉండగా.. ఆ పార్టీ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. ఇదంతా కేవలం అభ్యర్థి ఎంపికేనని స్థానికులు, బిఆర్ఎస్ కార్యకర్తలు కూడా అంటున్నారు. వెంకట్రామిరెడ్డికి క్లీన్ ఇమేజ్ లేదని వాదిస్తున్నారు. అలాగే కెసిఆర్ బినామీ అన్న ప్రచారం ఉంది. హైదరాబాద్‌లో కెసిఆర్ బినామీగా రియల్ దందా చేస్తున్నారని, కోకాపేట భూములను కూడా కెసిఆర్ కట్టబెట్టారని ప్రచారం గట్టిగా ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీని ఆదరించి కారు గుర్తు మీద నొక్కిన ఓటర్లు.. పార్లమెంట్ ఎన్నికలకు వచ్చేసరికి కమలం పార్టీకి జై కొట్టి, ఊహించని షాక్ ఇచ్చారు. అగ్రనేతల సెగ్మెంట్లలోనూ భారీగా ఓట్లు తగ్గాయి. బీఆర్ఎస్ గెలుపొందిన నియోజకవర్గాల్లోనూ భారీగా ఓట్లు తగ్గాయి. గజ్వేల్ సెగ్మెంట్‌లో అసెంబ్లీ ఎన్నికల కంటే ఇప్పుడు 26,252 ఓట్లు తగ్గగా, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రాతినిథ్యం వహించే సిద్దిపేట సెగ్మెంట్‌లో 40,013, సంగారెడ్డి సెగ్మెంట్‌లో 55,238, పటాన్?చెరు సెగ్మెంట్‌లో 50,806 , నర్సాపూర్ సెగ్మెంట్? లో 34,038 , మెదక్ నియోజకవర్గంలో 36,493, దుబ్బాక సెగ్మెంట్‌లో 31,165 ఓట్లు తగ్గాయి. ఇలా ఎందుకు జరిగాయని బీఆర్ఎస్ శ్రేణులు ఆలోచనలో పడ్డారు.. క్షేత్రస్థాయిలో నివేదికలు తెప్పించి సమీక్షించే పనలిలో పడ్డారు.

# కన్నప్ప టీజర్ 14న విడుదల

**కేన్స్‌లో అద్భుత స్పందన వచ్చిందన్న మంచు**




హైదరాబాద్,జూన్ 9 అక్షరం న్యూస్)

అత్యంత భారీ నిర్మాణవ్యయం, అత్యాధునిక సాంకేతికతో రూపొందుతున్న ఫాంటసీ డ్రామా 'కన్నప్ప'. మంచు విష్ణు టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఈ మూవీ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు కథానాయకుడు విష్ణు తెలిపారు. ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని తెలియజేస్తూ పోస్ట్ పెట్టారు. 'కేన్స్‌లో అద్భుతమైన స్పందన వచ్చిన తర్వాత ఈ విషయాన్ని మీతో పంచుకోవడానికి ఎంతో థ్రిల్‌గా అనిపిస్తోంది. పురాణగాథ 'కన్నప్ప' మూవీ టీజర్‌ను జూన్ 14న మీ ముందుకు తీసుకొస్తున్నాం. ఈ చిత్రానికి నా గుండెల్లో ప్రత్యేక స్థానం ఉంది. ఇక కన్నప్ప ప్రపంచంలోకి మిమ్మల్ని ఆహ్వానించకుండా ఉండలేను' అని పేర్కొన్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ తెరకెక్కిస్తున్నారు. మోహన్‌బాబు నిర్మిస్తున్నారు. ఇటీవల జరిగిన షెడ్యూల్‌లో బాలీవుడ్ హీరో అక్షయ్‌కుమార్ పాల్గొన్నారు. అక్షయ్ ఈ చిత్రంలో శివుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. నందీశ్వరుడి పాత్రను ప్రభాస్ పోషించనున్నట్లు ప్రచారం సాగుతోంది. వీరితో పాటు మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, ఆర్.శరత్‌కుమార్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్టీఫెన్ దేవస్సే, మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. 'కన్నప్ప' చిత్రం అత్యధిక భాగాన్ని న్యూజిలాండ్‌లో చిత్రీకరించారు. ప్రస్తుతం ముగింపు దశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది.

# సూపర్ మ్యాన్‌గా అరవింద్ కృష్ణ



హైదరాబాద్,జూన్ 9 అక్షరం న్యూస్)

టాలీవుడ్ యాక్టర్ అరవింద్ కృష్ణ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నాడని తెలిసిందే. అరవింద్ కృష్ణ హీరోగా నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఏ మాస్టర్ పీస్ . సుకు పూర్వజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. తెలుగు సూపర్ హీరోగా వస్తోన్న ఈ సినిమా నుంచి నేనేంటో, నేనెవరో ఇదే.. గేమ్ ఆన్.. అంటూ లాంఛ్ చేసిన లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. చాలా రోజుల తర్వాత ఈ మూవీ అప్‌డేట్ అందించింది అరవింద్ కృష్ణ టీం. పురాణాల నుంచి కొత్త సూపర్ హీరో ఉద్భవించాడు. టీజర్ లాంచ్ ఈవెంట్‌తో మాస్టర్‌పీస్ సూపర్ హీరో యూనివర్స్‌ను లాంఛ్ చేస్తోందంటూ టీజర్ అప్‌డేట్ అందించారు. తాజా లుక్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో అరవింద్ కృష్ణ సూపర్ మ్యాన్‌గా అలరించబోతున్నట్టు ఇప్పటికే విడుదల చేసిన లుక్స్ చెబుతున్నాయి. ఏ మాస్టర్ పీస్‌లో మనీష్ గిలాడా విలన్‌గా నటిస్తున్నాడు. ఇంతకీ ఈ సూపర్ విలన్‌ను డైరెక్టర్ ఎలా చూపించబోతున్నాడనేది సస్పెన్స్ నెలకొంది. ఏ మాస్టర్ పీస్ నుంచి లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ మూవీలో బిగ్‌బాస్ ఫేం అషు రెడ్డి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రాన్ని సినిమా బండి ప్రొడక్షన్ బ్యానర్‌పై శ్రీకాంత్ కండ్రగుల తెరకెక్కిస్తున్నాడు. అరవింద్ కృష్ణ దీంతోపాటు వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో అండర్ వరల్డ్ బిలియనీర్స్ లో కూడా నటిస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీని గగన్ గోపాల్ ముల్కా డైరెక్ట్ చేస్తున్నాడు. ఇప్పటికే లాంఛ్ చేసిన సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ మూవీ కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది.

# విదేశాల్లో కల్కి క్రేజీ అదుర్స్

**విడుదలకు ముందే భారీగా టిక్కెట్ల బుకింగ్**

హైదరాబాద్,జూన్ 9 అక్షరం న్యూస్)

సినీ ప్రియులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న సినిమా 'కల్కి 2898 ఏడీ'. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఓవర్సీస్‌లో ఈ సినిమా జూన్ 26నే విడుదల కానుంది. అక్కడ దీని అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. విదేశాల్లో ఈ చిత్రాన్ని 124 లోకేషన్లలో విడుదల చేయనున్నారు. ఇప్పటి వరకు 116 థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా ఒక్కరోజులోనే 4933 టికెట్స్ అమ్ముడయ్యాయి. త్వరలోనే థియేటర్ల సంఖ్య పెంచనున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్ అశ్వత్థామ పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన తన బ్లాగ్‌లో షేర్ చేసిన ఓ అప్‌డేట్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. 'మరో బిజీ డే. నా అప్‌కమింగ్ సినిమాలోని పాటకు సంబంధించిన పనుల్లో బిజీగా ఉన్నాను. త్వరలోనే అది మీ ముందుకు రానుంది' అని తెలిపారు. దీంతో కల్కి (ఐజీ÷ఖతి 2898 ంఆ) పోస్ట్ ప్రొడక్షన్ పనులే అని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చిత్రబృందం కూడా అమితాబ్‌కు



సంబంధించిన కొత్త పోస్టర్‌ను పంచుకొని జూన్ 10న ట్రైలర్ రానున్నట్లు తెలిపింది. ప్రభాస్ (ఖసజీశిరజీబ) సరసన దీపిక పదుకొణె నటిస్తుండగా.. సీనియర్ హీరో కమల్ హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. అలాగే పశుపతి, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# రామ్‌చరణ్ ఫ్యాన్‌గా మారిన అలెగ్జాండర్ అలెక్స్

హైదరాబాద్,జూన్ 9 అక్షరం న్యూస్)

గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద సూపర్ క్రేజ్ సంపాదించుకొని ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న అతి కొద్ది మంది టాలీవుడ్ యాక్టర్లలో ఒకడు రాంచరణ్ . ఆర్ఆర్ఆర్ సినిమాతో వరల్డ్‌వైడ్‌గా అదిరిపోయే స్టార్ ఇమేజ్‌తో గ్లోబల్ స్టార్‌గా మారిపోయాడు. రాంచరణ్‌కు ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు అభిమానులుగా మారిపోయారని తెలిసిందే. తాజాగా ఈ జాబితాలో అమెరికన్ పాపులర్ డీజే బ్యాండ్ ది చైన్ స్మోకర్స్ చేరిపోయింది. ది చైన్ స్మోకర్స్ మెంబర్ అలెగ్జాండర్ అలెక్స్ ఓ షోలో ఈ విషయాన్ని చెప్పాడు. మీకు ఒకవేళ అవకాశమొస్తే ఏ బాలీవుడ్ లేదా భారతీయ నటుడితో పనిచేయాలనుకుంటున్నారు.. అని ది చైన్ స్మోకర్స్ మెంబర్ అలెగ్జాండర్ అలెక్స్ పాల్‌ను అడిగాడు యాంకర్. దీనికి రాంచరణ్ అని సమాధానం ఇచ్చాడు అలెక్స్ . ఆర్ఆర్ఆర్‌లో నమ్మశక్యం కాని యాక్టింగ్‌తో అదరగొట్టేశాడని అన్నాడు. ఈ కామెంట్స్‌తో రాంచరణ్ క్రేజ్ ఏ రేంజ్‌లో పెరిగిపోయిందో మరోసారి అర్థమవుతుంది. రాంచరణ్ ప్రస్తుతం ఆర్‌సి 15గా వస్తోన్న గేమ్ చేంజర్ షూటింగ్‌ను పూర్తి చేసే పనిలో ఉన్నాడని తెలిసిందే. మరోవైపు బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఆర్‌సీ 16గా స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా నటిస్తున్నాడు. ఈ మూవీని సుకుమార్ రైటింగ్స్-మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. దీంతోపాటు హోం బ్యానర్ సుకుమార్ రైటింగ్స్‌పై సుకుమార్ దర్శకత్వంలో ఆర్‌సీ 17లో కూడా నటిస్తు?న్నాడు.



# శంకర్, అజిత్ కాంబినేషన్ సూపర్

హైదరాబాద్,జూన్ 9 అక్షరం న్యూస్)

సినీ ఇండస్ట్రీలో అప్పుడప్పుడు కొన్ని క్రేజీ కాంబినేషన్స్‌కు సంబంధించిన వార్తలు తెరపైకి వస్తుంటాయని తెలిసిందే. ఇప్పుడలాంటి వార్తే ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఇంతకీ ఆ క్రేజీ కాంబో ఏంటనుకుంటున్నారా..? తల అజిత్‌కుమార్ , స్టార్ డైరెక్టర్ శంకర్. ఈ ఇద్దరు స్టార్ సెలబ్రిటీలు గత వారం చెన్నైలో కలిశారని, వీరి కలయికలో సినిమా వచ్చే అవకాశాలున్నాయని ఇండస్ట్రీ సర్కిల్‌లో ఇంట్రెస్టింగ్ గాసిప్ ఒకటి హల్ చల్ చేస్తోంది. ఇద్దరి మధ్య చర్చలు సఫలమయ్యాయని, అన్నీ కుదిరితే త్వరలోనే గుడ్ న్యూస్ వినే టైం రాబోతుందని జోరుగా టాక్ నడుస్తోంది. దీనిపై ఏదైనా అప్‌డేట్ వస్తుందేమో చూడాలంటున్నారు మూవీ లవర్స్. ఇదే నిజమైతే ఈ ఇద్దరి కాంబోలో రాబోతున్న తొలి ప్రాజెక్ట్ కానుంది. అజిత్‌కుమార్, శంకర్ ప్రస్తుతం తమ తమ సినిమాలతో బిజీగా ఉన్నారు. శంకర్ భారతీయుడు సీక్వెల్ కమల్ హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఇండియన్ 2తోపాటు రాంచరణ్ నటిస్తోన్న గేమ్‌చేంజర్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఈ రెండు సినిమాలు విడుదల తర్వాత మరి అజిత్ కుమార్ సినిమాపై ఏదైనా వార్త బయటకు వస్తుందేమో చూడాలంటున్నారు. అజిత్‌కుమార్ ప్రస్తుతం మగిజ్ తిరుమేని విద్యాముయార్చీ సినిమా చేస్తుండగా.. షూటింగ్ దశలో ఉంది. ఈ





మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. అజిత్‌కుమార్ మరోవైపు గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో కూడా నటిస్తున్నాడు.

# మోడీతో అకీరా..ఆనందం పట్టలేకపోతున్నా

**ఎమోషనల్ పోస్ట్ పెట్టిన రేణూదేశాయ్**

హైదరాబాద్,జూన్ 9 అక్షరం న్యూస్)

ఆంధ్ర ఎన్నికల్లో పవన్ కల్యాణ్ అఖండ విజయం సాధించినప్పటి నుంచి అకీరా తండ్రితోనే ఉంటున్నారు. అతడిని రాజకీయ ప్రముఖులకు పరిచయం చేస్తున్నారు పవన్. తాజాగా ప్రధాని మోదీని వీరు కలిసిన విషయం తెలిసిందే. దీనిపై తల్లి రేణు దేశాయ్ ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు.'నాకు మొదటి నుంచి భాజపా అంటే అభిమానం. మోదీ పక్కన నా కుమారుడిని చూస్తుంటే ఎంతో ఆనందంగా, ఎమోషనల్‌గా ఉంది. దానిని మాటల్లో వర్ణించలేను. మోదీ గారిని కలిశాక అకీరా నాకు ఫోన్ చేసి తన అనుభూతిని పంచుకున్నాడు. ఆయన చాలా గొప్ప వ్యక్తి అని. తన చుట్టూ ఓ పాజిటివ్ వైబ్ ఉందని చెప్పాడు' అని రాసుకొచ్చారు. తాజాగా జరిగిన ఎన్డీయే కూటమి నేతల సమావేశానికి పవన్ తన కుటుంబంతో సహా హాజరయ్యారు.



తన కుమారుడు అకీరాను సైతం దిల్లీకి తీసుకెళ్లారు. కూటమి నేతల భేటీ ముగిసిన అనంతరం మోదీకి తన కుటుంబాన్ని పరిచయం చేశారు. ఈ సందర్భంగా అకీరా ప్రధాని మోదీకి నమస్కరిస్తుండగా అతడి భుజంపై చేయి వేసి మోదీ మాట్లాడుతున్న ఫొటోలు వైరల్ అవుతున్నాయి. వీటినే ఇన్‌స్టాలో రేణూ దేశాయ్ పంచుకున్నారు.

# మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన మోదీ



హైదరాబాద్,జూన్ 9 అక్షరం న్యూస్)

దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం అట్టహాసంగా సాగింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానిగా మోదీగా ప్రమాణం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి 8 వేల మంది అతిథులను ఆహ్వానించారు.

మోదీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సార్క్ సభ్య దేశాల ప్రతినిధులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అధినేతలతో పాటు దేశ నలుమూలల నుంచి పలువురు రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖులు తరలివచ్చారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా , శ్రీలంక, భూటాన్, నేపాల్, మారిషన్, సీషెల్స్ దేశాధినేతలు హాజరయ్యారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, టీడీపీ అధినేత చంద్రబాబు, జేడీయూ నితీశ్ కుమార్, జనసేన అధినేత పవన్ కల్యాణ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, నటులు షారుక్ ఖాన్, రజినీకాంత్, ఆధ్యాత్మికవేత్త చినజీయర్ స్వామితో పాటు పలువురు ప్రముఖులు ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు.

కేంద్ర మంత్రివర్గ ప్రమాణస్వీకార నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో పాటు.. ఢిల్లీని నో ఫ్లై జోన్‌గా ప్రకటించారు. రాత్రి 11 గంటల వరకు ఈ ఆంక్షలు కొనసాగనున్నాయి.

మోదీతో పాటు కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన నేతలు వీళ్లే..

రాజ్‌నాథ్ సింగ్,అమిత్ షా,నితిన్ గడ్కరీ,జేపీ నడ్డా,
శివరాజ్ సింగ్ చౌహాన్,నిర్మలా సీతారామన్,జైశంకర్,
మనోహర్‌లాల్ ఖట్టర్,కుమారస్వామి ( జేడీఎస్),పీయూష్ గోయల్,ధర్మేంద్ర ప్రదాన్,జితన్‌రాం మాంఝీ (హిందుస్థానా అవామ్ మోర్చా),లలన్ సింగ్ (జేడీయూ), సర్బానంద సోనోవాల్, వీరేంద్రకుమార్,కింజారపు రామ్మోహన్ నాయుడు (టీడీపీ),ప్రహ్లాద్ జోషి,జుయల్ ఓరం,
గిరిరాజ్ సింగ్,అశ్వనీ వైష్ణవ్,జ్యోతిరాదిత్య సింధియా,
భూపేంద్ర యాదవ్‌గజేంద్ర సింగ్ షెకావత్,అన్నపూర్ణాదేవి (జార?ండ్),కిరణ్ రిజిజు,
హర్దీప్ సింగ్,మన్‌సుఖ్ మాండవీయ,కిషన్ రెడ్డి,
చిరాగ్ పాసవాన్ (ఎల్జేపీ ),సీఆర్ పాటిల్,
రావ్ ఇంద్రజీత్‌సింగ్,జితేంద్ర సింగ్,
అర్జున్ మేఘవాల్,ప్రతాప్ రావ్ గణపత్ రావు జాదవ్,
జయంత్ చౌదరి,జితిన్ ప్రసాద్,శ్రీపాద్ యశో నాయక్,
పంకజ్ చౌదరి,క్రిషన్ పాల్,రాందాస్ అఠవలే,
రామ్‌నాథ్ ఠాకూర్,నిత్యానంద్ రాయ్,అనుప్రియ పటేల్,సోమన్న,పెమ్మసాని చంద్రశేఖర్,ఎస్పీ సింగ్ బఘేల్,
శోభా కరంద్లాజే,కీర్తివర్ధన్ సింగ్,బీఎల్ వర్మ,శాంతను ఠాకూర్,సురేశ్ గోపి,ఎల్ మురుగన్,అజయ్ తంప్టా,
బండి సంజయ్,కమలేశ్ పాసవాన్,భగీరథ్ చౌదరి,
సతీశ్ చంద్ర దూబె,సంజయ్ సేథ్,రవనీత్ సింగ్,
దుర్గాదాస్ ఉయికె,రక్షా నిఖిల్ ఖడ్సే,సుఖాంత్ మజుందర్,సావిత్రి ఠాకూర్,తోకన్ సాహు,రాజ్ భూషణ్ చౌదరి,భూపతి రాజు శ్రీనివాస వర్మ,హర్ష మల్హోత్రా,
నిముబెన్ బంభానియా,మురళీధర్ మొహోల్,
జార్జ్ కురియన్,పవిత్ర మార్గెరెటా

## ప్రశాంతంగా గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష



హైదరాబాద్: జూన్ 9 అక్షరం న్యూస్)

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష పరీక్ష కొనసాగుతున్నది.. నేటి ఉదయం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ పరీక్ష జరగనుంది. మొత్తం 897 పరీక్ష కేంద్రాల్లో 4.03 లక్షలమంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. ఇది ఇలా ఉంటే గ్రూప్ 1 సర్వీస్‌లోని 563 పోస్టుల భర్తీకి ఈ నోటిఫికేషన్ విడుదలైంది. దీనిలో డిప్యూటీ కలెక్టర్, జిల్లా రిజిస్ట్రార్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్, జిల్లా పంచాయితీ రాజ్ ఆఫీసర్, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ వంటి పోస్టులున్నాయి.

రాజన్న జిల్లాలో 15 పరీక్ష కేంద్రాలు పరీక్ష

10 గంటలకు పరీక్షా కేంద్రాల గేట్లను మూసివేసిన అధికారులు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రూప్ వన్ పరీక్ష ప్రారంభమైంది. జిల్లాలోని గ్రూప్ -1 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేసామని, పరీక్ష కేంద్రాల వద్ద ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి, రూట్ లలో ఎస్ఐ స్థాయి అధికారిని నియమించామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించి బందోబస్తులో ఉన్న అధికారులకు పలు సూచలు చేశారు. ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రఘుపతి, ఏఐ మాధుకర్ ఉన్నారు.

గ్రూప్ వన్1 ప్రిలిమినరీ పరీక్షలు జూన్ 9 న ఆదివారం మొదలయ్యాయి. ఉదయం 10:30 గంటల నుంచి 1 గంట వరకు పరీక్షను నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల వరకే పరీక్షా కేంద్రాలలోకి వెళ్లాల్సి ఉంది. దీనితో, పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు ముందే చేరుకుని, సీటింగ్ ఏర్పాట్లను చుసుకుని, పరీక్షా హాల్లకు పరుగులెత్తారు. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా 69,727 మంది అభ్యర్థులు గ్రూప్ 1 పరీక్షలు రాయనున్నారు. ఇందుకు గాను జిల్లా యంత్రాంగం 105 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను విధించారు.

## మోదీ కేబినెట్ లో 71 మంది మంత్రులు







హైదరాబాద్: జూన్ 9 అక్షరం న్యూస్)

ఈ రోజు మోదీ తో పాటు మరో 71 మంది మంత్రులుగా పదవీ ప్రమాణం చేసారు. వారిలో 61 మంది బీజేపీ కి చెందిన వారు కాగా మిగిలిన 11 మంది ఎన్డీఏ మిత్ర పక్షాలకు చెందిన వారు.ఈ రోజు ప్రమాణం చేసిన వారిలో 30 మంది కేబినెట్ మినిస్టర్ లు కాగా, ఐదుగురు స్వతంత్ర మంత్రులు, 36 మంది సహాయ మంత్రులు ఉన్నారు .పలువురు బీజేపీ అగ్ర నేతలకు మళ్లీ చోటుగతంలో కీలక శాఖలు నిర్వహించిన బీజేపీ అగ్ర నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, పియూష్‌గోయెల్, నిర్మలాసీతారామన్, నితిన్ గడ్కరీ జితేంద్ర సింగ్ కేబినెట్ మంత్రులుగా మూడోసారి ప్రమాణం చేశారు. బీజేపీ నేషనల్ చీఫ్ జేపీ నడ్డాను ఈసారి కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నారు.తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురికి పదవులుతెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి నరసాపురం ఎంపీగా గెలుపొందిన బీజేపీ నేత శ్రీనివాస వర్మ, తెలంగాణ నుంచి కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేశారు. ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న తెలుగు దేశం పార్టీ తరపున కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌కు మంత్రి వర్గంలో చోటు దక్కింది.

మోదీ 3.0.. ఏ రాష్ట్రానికి ఎన్ని బెర్తులు..

యూపీ నుంచి 9 మందికి కేంద్ర మంత్రి పదవులు దక్కగా, మహారాష్ట్ర నుంచి ఆరుగురుకి కేంద్రమంత్రి పదవులు దక్కాయి. ఇక గుజరాత్ నుంచి ఐదుగురు, కర్ణాటక నుంచి ఐదుగురు, ఒడిశా నుంచి ముగ్గురు చోటు దక్కించుకున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లకు నాలుగు చొప్పున మంత్రి పదవులు, జార?ండ్ ,బెంగాల్ నుంచి ఇద్దరికి చొప్పున మంత్రి పదవులు, కేరళ, తమిళనాడు, పంజాబ్, జమ్మూ కాశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లకు ఒక్కో మంత్రి పదవి దక్కింది

# కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు కేంద్ర మంత్రి పదవులు



- **ఆశావాహులు నలుగురు**
- **దక్కింది ఇద్దరికే**
- **ఉభయ రాష్ట్రాల మహిళలకు దక్కని బెర్త్**

హైదరాబాద్,జూన్ 9 అక్షరం న్యూస్)

కేంద్ర కేబినెట్ ఒక్క కొలికి వచ్చింది. తెలంగాణ నుంచి ఇద్దరికి చోటు దక్కింది. సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌లకు మంత్రి పదవులు లభించాయి. ఉభయ రాష్ట్రాల్లో ఇద్దరు మహిళలు మాత్రమే ఎంపీ లుగా ఎన్నికయ్యారు. ఒక మహిళకు మంత్రి పదవి వరిస్తుందని అందరూ ఊహించారు. ఉభయ రాష్ట్రాల మహిళలకు మంత్రి పదవి దక్కలేదు.

### కిషన్, బండిలకు దక్కిన పదవులు

కేంద్రంలో ఎన్‌డీఏ సర్కార్ సాయంత్రం కొలువుదీరనున్నది. కేబినెట్‌లో బెర్తులపై అందరి దృష్టి పడింది.ప్రతి పది మంది ఎంపీలకు ఒక మంత్రి పదవి కేటాయించాలని, అలాగే భాగస్వామ్య పార్టీలకు ఒక్కో మంత్రి పదవి ఇవ్వడానికి ఎన్‌డీఏ నిర్ణయించిందని తెలియడంతో రాష్ట్రానికి ఒకరికి చోటు దక్కుతుందని అందరూ ఊహించారు. అందరి ఊహాలకు భిన్నంగా ఇద్దరికి మంత్రి పదవులు లభించాయి. తెలంగాణ నుంచి సికింద్రాబాద్ ఎంపీ కిషన్‌రెడ్డి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌లకు కేంద్ర మంత్రి పదవులు వరించాయి.

### ఆశావాహులు నలుగురు

తెలంగాణ రాష్ట్రం నుంచి నలుగురు ఆశావాహులు ఉన్నారు. ఆశించిన వారిలో కేంద్ర మాజీ మంత్రి, పార్టీ చీఫ్, సికింద్రాబాద్ లోక్‌సభ నుంచి రెండోసారి ఎన్నికైన కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర మాజీ చీఫ్, కరీంనగర్ నుంచి రెండోసారి ఎన్నికైన బండి సంజయ్, మమబూబ్‌నగర్ నుంచి ఎన్నికైన రాష్ట్ర మాజీ మంత్రి డి.కె.అరుణ, మెదక్ నుంచి ఎన్నికైన రఘునందన్ రావు కేబినెట్ పదవుల ఆశించిన వారిలో ఉన్నారు. అయితే కేంద్ర మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న కిషన్ రెడ్డికి ఉంది. కిషన్‌రెడ్డితోపాటు రెండోసారి ఎంపీగా ఎన్నికైన బండి సంజయ్‌కి కూడా మంత్రి పదవి దక్కింది.



### డీకే ఆశలు ఆడియాశలు

మహబూబ్‌నగర్ ఎంపీ, రాష్ట్ర మాజీ మంత్రి డి.కె.అరుణ ఆశలు ఆడియాశలయ్యాయి. ఈ సారి కేబినెట్‌లో పదవి దక్కించుకోవడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేశారు. కానీ ఆ ప్రయత్నాలు ఫలించ లేదు. ఆంధ్ర, తెలంగాణలో చెరో ఒక్కో స్థానంలో మహళలు ఎంపీగా విజయం సాధించారు. ఆంధ్రలో భాగస్వామ్య పార్టీలకు మంత్రి పదవులు వరిస్తున్నాయని తెలియడంతో మహిళ కోటా కింద డీకే అరుణకు కేంద్ర మంత్రి పదవి వస్తుందని ఆమె అభిమానులు ఆశించారు. కానీ అటు ఆంధ్ర, ఇటు తెలంగాణలోనూ మహిళలకు బెర్తులు దక్కలేదు.

### పార్టీ పదవిపై కన్ను

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి కేంద్ర మంత్రి పదవి ఖరారు కావడంతో అధ్యక్ష పీఠం మార్పు ఉంటుందని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నారు. గతంలో రాష్ట్ర పదవి నిర్వర్తించిన బండి సంజయ్ కి కూడా కేంద్ర మంత్రి వర్గంలో చోటు లభించింది. అయితే ఇప్పటి వరకు మంత్రి పదవులు ఆశించిన డీకే అరుణ, రఘునందన్ రావుతోపాటు మరి కొంత మంది దృష్టి సారించారు. కేంద్రంలో ఎన్‌డీఏ కొలువుదీరిన తర్వాత పార్టీ పదవి కోసం ఎవరి ప్రయత్నాలు వారు ప్రారంభిస్తారని ఆ పార్టీ కార్యకర్తలు భావిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురికి కేంద్ర మంత్రి పదవులు..!

హైదరాబాద్,జూన్ 9 అక్షరం న్యూస్)

కేంద్రంలో బీజేపీ సారధ్యంలోని ఎన్డీఏ కూటమి మూడోసారి ముచ్చటగా కొలువు దీరింది. ప్రధానిగా నరేంద్రమోదీ మంత్రి వర్గంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురికి చోటు దక్కింది. కేంద్రంలో బీజేపీ సారధ్యంలోని ఎన్డీఏ కూటమి మూడోసారి ముచ్చటగా కొలువు దీరింది. ప్రధానిగా నరేంద్రమోదీ మంత్రి వర్గంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురికి చోటు దక్కింది. సికింద్రాబాద్ నుంచి గెలుపొందిన జీ కిషన్ రెడ్డి, కరీంనగర్ నుంచి ఎన్నికైన బండి సంజయ్, ఆంధ్రప్రదేశ్ నుంచి కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మలకు చోటు దక్కింది.

నరేంద్రమోదీ 2.0 క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్న జీ కిషన్ రెడ్డి మినహా అందరూ తొలిసారి కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నారు. 2019 ఎన్నికల్లో తొలిసారి కరీంనగర్ స్థానం నుంచి గెలుపొందిన బండి సంజయ్ కుమార్‌కు సహాయ మంత్రి పదవి లభించింది. తెలంగాణ నుంచి ఇద్దరు బీజేపీ నేతలకే ప్రధాని మోదీ అవకాశం కల్పించారు.2019 ఎన్నికల్లో గెలుపొందగానే తెలంగాణ బీజేపీ శాఖ అధ్యక్షుడిగా బండి సంజయ్ నియమితులయ్యారు. కానీ, 2023 అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు ఆయనను తప్పించి, కిషన్ రెడ్డికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు.ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీకాకుళం లోక్ సభా స్థానం నుంచి మూడోసారి గెలుపొందిన టీడీపీ నేత కింజారపు రామ్మోహన్ నాయుడు కేంద్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణం చేశారు. టీడీపీ వ్యవస్థాపక నేతల్లో ఒకరైన అచ్చెన్నాయుడు కుమారుడే రామ్మోహన్ నాయుడు.

గుంటూరు లోక్ సభ స్థానం నుంచి టీడీపీ తరపున ఎన్నికైన పెమ్మసాని చంద్రశేఖర్‌కూ సహాయ మంత్రి పదవి లభించింది. పెమ్మరాజు చంద్రశేఖర్ తొలిసారి పార్లమెంట్ కు ఎన్నికయ్యారు.ఇక బీజేపీ అభ్యర్థిగా నర్సాపురం నుంచి గెలుపొందిన భూపతిరాజు శ్రీనివాస వర్మకూ సహాయ మంత్రి హోదా లభించింది. భూపతి రాజు శ్రీనివాసవర్మ కూడా పార్లమెంటుకు ఎన్నికవ్వడం ఇదే తొలిసారి.

# ఉత్కంఠ పోరులో పాకిస్థాన్‌పై భారత్ విజయం..



హైదరాబాద్,జూన్ 9 అక్షరం న్యూస్)

టీ20 ప్రపంచకప్‌లో భాగంగా నేటి జరిగిన దాయాదులపోరులో భారత జట్టు విజయం సాధించింది. లో స్కోరింగ్ మ్యాచ్ అయినప్పటికీ మ్యాచ్ హోరాహోరీగా సాగింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా భారీ స్కోరు విఫలమైంది.. అయితే ఆ తర్వాత డిఫెండింగ్‌లో రాణించింది. దీంతో 120 పరుగుల టార్గెట్‌తో చేజింగ్‌కు దిగిన పాక్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 113 పరుగులకే పరిమితమైంది. ఫలితంగా టీమిండియా 6 పరుగుల తేడాతో విజయం సాధించింది.ఇక ఈ విజయంతో గ్రూప్-ఎలో ఉన్న టీమిండియా నాలుగు పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది.


## అమరావతే రాజధాని : ఏపీ సీఎస్



హైదరాబాద్,జూన్ 9 అక్షరం న్యూస్)

రాజధాని రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిరబ్ కుమార్ శుభవార్త అందించారు. అమరావతి రాజధాని పనులు చేపట్టాలని ఆదేశాలు వచ్చాయన్నారు తెలిపారు. ఉద్దండరాయునిపాలెం సమీపంలో రాజధానికి ప్రధాని శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు.ముఖ్యమంత్రిగా చంద్రబాబు, మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయగానే రాజధాని ప్రాంత పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. అమరావతి రాజధానిలో 25 ప్రాంతాలను గుర్తించామని, రాజధానికి భూములిచ్చిన రైతుల సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

## చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి కేసరపల్లి సిద్ధం..



హైదరాబాద్,జూన్ 9 అక్షరం న్యూస్)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి కేసరపల్లి సిద్ధమవుతోంది. 11 ఎకరాల స్థలంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు భారీ భద్రతా ఏర్పాట్లపై దృష్టి సారించారు.ఐదుగురు ఐఏఎస్ అధికారుల నేతృత్వంలో ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. సభా వేదిక, సీటింగ్, భద్రత, పార్కింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి సెలబ్రిటీలతో పాటు లక్ష మందికి పైగా వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. 80 వేల మందికి సీటింగ్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# రామోజీరావుకు చంద్రబాబు కన్నీటి నివాళి





హైదరాబాద్,జూన్ 9 అక్షరం న్యూస్)

రామోజీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు పార్థివదేహం వద్ద టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి కన్నీటి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ%ౌ% రామోజీరావు మరణవార్త జీర్ణించుకోలేకపోతున్నానని చంద్రబాబు తెలిపారు. రామోజీరావు మరణం చాలా బాధాకరమన్నారు. సమాజహితం కోసం ఆయన అహర్నిశలు పాటు పడ్డారని తెలిపారు. రామోజీరావు ఒక వ్యక్తికాదని, వ్యవస్థ అని కొనియాడారు.

సినీ ఇండస్ట్రీకి రామోజీరావు ఎనలేని కృషి చేశారని, ధర్మం కోసమే పని చేస్తానని చాలా సందర్భాల్లో తనకు చెప్పారని చంద్రబాబు గుర్తు చేశారు. రామోజీరావు నిర్మించిన వ్యవస్థలు శాశ్వతంగా ఉండిపోతాయని తెలిపారు. ఎన్నో ప్రమాణాలతో రామోజీ ఫిల్మ్ సిటీని స్థాపించారని చంద్రబాబు చెప్పారు. తన జీవితకాలంలో రామోజీరావు విశ్వసనీయత సంపాదించుకున్నారని, తెలుగు జాతికి ముందుకు తీసుకెళ్లేందుకు చాలా కృషి చేశారని తెలిపారు. ఏపీ అభివృద్ధి విషయంలో రామోజీరావు ఇచ్చిన స్ఫూర్తితో ముందుకెళ్తామని చంద్రబాబు పేర్కొన్నారు.

### రామోజీరావు కుటుంబసభ్యులను ఓదార్చిన చంద్రబాబు

%ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మరణించిన విషయం తెలిసిందే. దీంతో ఆయన పార్థివదేహాన్ని రామోజీ ఫిల్మ్‌సిటీలో ఉంచారు. రామోజీరావు మరణ వార్త విన్న చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి రామోజీరావు పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. రామోజీరావు మరణం చాలా బాధాకరమని చంద్రబాబు తెలిపారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు.. ఇద్దరు మృతి..

హైదరాబాద్,జూన్ 9 అక్షరం న్యూస్)

జయశంకర్ జిల్లా భూపాలపల్లి మండలం రాంపూర్ కమలాపూర్ గ్రామాల మధ్యలో ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వస్తున్న కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు చికిత్స పొందుతూ మృతి చెందారు.పోలీసుల కథనం ప్రకారం.. మేడారం నుంచి భూపాలపల్లికి వస్తున్న కారు అతివేగంతో వచ్చి కమలాపూర్ గ్రామం నుంచి బయటకు వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో రేగళ్ల నరేష్ (30) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రేగళ్ల ప్రమోద్ మృతి చెందాడు. అయితే అతి వేగంతో వచ్చిన వాహనంలో ఏదో జంతువుకు చెందిన మాంసం లభించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎస్సై ప్రసాద్ తెలిపారు.



# పోలీసుల డేటా చోరీకి కేసులో హ్యాకర్ అరెస్ట్ : డీజీపీ రవిగుప్తా




హైదరాబాద్,జూన్ 9 అక్షరం న్యూస్)

రాష్ట్ర పోలీస్‌శాఖ సైబర్ సెక్యూరిటీ- బ్యూరో హాక్ఐ, టీఎస్ కాప్ అప్లికేషన్ డేటా చోరీ కేసులో హ్యాకర్ ఢిల్లికి చెందిన హ్యాకర్ జితిన్‌కుమార్‌ను అరెస్టు చేసినట్లు డీజీపీ రవిగుప్త ప్రకటించారు. టీఎస్ కాప్,ఎస్ఎమ్ఎస్ సేవలకు సంబంధించి యాప్‌లు హ్యాక్‌కు గురైన వెంటనే కేసు నమోదు చేశామని తెలిపారు.

ఈక్రమంలో ఈ కేసు దర్యాప్తు భాగంగా టీజీసీఎస్‌బీ అధికారులు ఢిల్లికి వెళ్లి చోరీ చేసిన డేటాను ఆన్‌లైన్‌లో విక్రయానికి పెట్టిన నిందితుడు జితిన్‌కుమార్‌ను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. గ్రేటర్ నోయిడాలో నిందితుడిని అదుపులోకి తీసుకుని ట్రాన్సిట్ రిమాండ్‌పై హైదరాబాద్‌కు తీసుకొస్తున్నట్లు వివరించారు.హ్యాకర్ చోరీ చేసిన వివరాలను డేటాబ్రీచ్‌ఫోరంలో 150 డాలర్లకు అమ్మకానికి పెట్టాడని, డేటా కొనుగోలుదారులు తనను సంప్రదించడానికి టెలిగ్రామ్ ఐడీలు అందించాడన్నారు. యూపీకి చెందిన జితిన్ ఢిల్లిలోని గ్రేటర్ నోయిడా కేంద్రంగా హ్యాకింగ్‌లకు పాల్పడుతున్నాడన్నారు.

నిందితుడు తన ఆచూకీ కనుగొనకుండా జాగ్రత్తలు తీసుకున్నాడని అయితే సాంకేతిక పరిజ్ఞానంతో అతన్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హ్యాకర్ జితిన్‌పై గతంలోనూ సైబర్ కేసులున్నాయని, ఢిల్లిలోని ద్వారక పోలీస్‌స్టేషన్‌లో 2023లో సైబర్ నేరాలకు పాల్పడ్డారన్నారు.గత ఏడాది నిందితుడు ఆధార్ కార్డుల డేటాను, ఇతర ఏజెన్సీల సమాచారాన్ని చోరీ చేశాడన్నారు. ఈ కేసులో నిందితునికి సహకరించిన మరికొందరి పాత్రపై విచారణ చేపడుతున్నామన్నారు.

అయితే నిందితుడు చోరీ చేసిన డేటా ఏమాత్రం బయటకు వెళ్లలేదని, తెలంగాణ పోలీసు శాఖ యాప్‌లలో బలహీనమైన పాస్‌వర్డ్‌లు ఉంచిన కారణంగా డేటా చోరీ అయినట్లు తేలిందన్నారు. టీఎస్‌కాప్‌లో కీలకమైన సమాచారమేమీ లేదని, అత్యంత కీలకమైన డేటా హ్యాక్‌కు గురైందనని మీడియాలో ప్రచారం చేయడం తగదని తెలిపారు.ఇకముందు పోలీస్ యాప్‌లకు సంబంధించి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కేసును సకాలంలో ఛేదించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్, ఎస్పీలు భాస్కరన్, విశ్వజిత్ కంపాటి, డీఎస్పీలు కెవిఎం ప్రసాద్, ఎ.సంపత్,ఇన్‌స్పెక్టర్ ఆశిష్ రెడ్డి, కానిస్టేబుల్ సురేష్‌లను డిజిపి అభినందించారు.

# పెట్టుబడి సాయం పై నోరు మెదపరేం

### రేవంత్ ను నిలదీసిన హరీశ్ రావు

హైదరాబాద్,జూన్ 9 అక్షరం న్యూస్)

పంట పెట్టుబడి సాయం రైతులకు తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం విడుదల చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. వానాకాలం వచ్చినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని మండిపడ్డారు. ఆదివారం నంగునూరు మండలం అక్కేనపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ మొట్ట మొదటి క్రాఫ్ కటింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జూన్ 2021 లో నంగునూరు మండలం రామచంద్రపురం గ్రామంలో ఈ పంటను మొదటి సారి వేయడం జరిగిందని గుర్తు చేశారు. మూడేళ్ల క్రితం అయిల్ ఫామ్ సాగు ప్రారంభించామని, ఎల్లారెడ్డి పొలంలో మొదటి ఆయిల్ ఫామ్ మొక్క నాటామని, నాగేందర్ పొలంలో మొదటి పంట కోసుకుంటున్నామన్నారు.



### ఆయిల్‌పాం సాగు.. భలే బాగు

ఆయిల్ ఫామ్ పంట అంటే చాల మంది రైతుల్లో అనుమానాలు ఉండేవని, ఖమ్మం సహ ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో రైతులు ఎన్నో లాభాలు పొందుతున్నారని కొనియాడారు. తెలంగాణలో కూడా రైతులు లాభం పొందాలని ఇక్కడ ప్రారంభం చేశారని, ఆయిల్ పామ్ ప్రకృతి ప్రసాదించిన వరమని, రైతులు ఎదగడానికి దోహదపడుతుందని, ఇది చాలా సులువైన పంట కావడంతో స్థిరమైన ఆదాయం రావడంతో పాటు ఏడాది అంతా లాభమే వస్తుందన్నారు. కమ్మ కొట్టు, గెల కొట్టు, చెక్కు తెచ్చుకో అన్నట్టు ఉంటుందని, ఎకరాకు లక్షా 20 వేల ఆదాయం వరకు ఉంటుందని, ఆరుగాలం శ్రమించే రైతన్నకు లాభం చేయాలని కెసిఆర్ రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు కోసం ప్రోత్సాహం అందించారని హరీష్ రావు చెప్పారు.

## అక్షర యోధుడికి ఘన నివాళి



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 09(అక్షరం న్యూస్):** అక్షర యోదుడు ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి పట్ల పాత్రికేయులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. పాత్రికేయ రంగంలో రామోజీరావు చేసిన కృషిని కొనియాడారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ చౌరస్తాలో రామోజీరావు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ భీమదేవరపల్లి మండలం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రామోజీరావు పాత్రికేయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి, పాత్రికేయ రంగానికి ఒక హుందా తనాన్ని కల్పించారని ఆయన సేవలను పాత్రికేయులు కొనియాడారు. పలు సంస్థలను స్థాపించి విజయవంతంగా నిర్వహించి, ప్రతి వార్తను కులంకషంగా పరిశీలించి ప్రచురించడంలో రామోజీరావు నిష్ణాతులని కొనియాడారు. పాత్రికేయ రంగానికి ఆయన లేని లోటు తీర్చలేనిదని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామోజీరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన జీవితాన్ని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు జాన రమేష్, మాట్ల హరికుమార్, బుర్ర స్వామి, గుడికందుల విజయ్, అలుగు రమేష్, మాడుగుల రామకృష్ణ, కనకం వెంకటేష్, బొల్లంపల్లి చరణ్ రాజ్, చేరాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేని దుకాణాల్లో బస్తాలు విత్తనాలు కొనొద్దు

**మహబూబాబాద్ జిల్లా గంగారం జూన్9 (అక్షరం న్యూస్):** గంగారం మండలం లోని లైసెన్స్ లేని ఫర్టిలైజర్ షాపు ల్లో ఎరువులు విత్తనాలు కోనుగోలు చేసి రైతులు మోస పోవద్దని మండల నాయకులు కోరారు ఆదివారం గంగారం లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు దళారులు రైతుల అమాయ కత్వాన్ని ఆసరాగా చేసుకొని నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తున్నారని ఆరోపించారు మండల వ్యవసాయ అధికారులు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .


## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..



**ఖమ్మం/తల్లాడ జూన్ 9 (అక్షరంన్యూస్):** ఖమ్మం మయూరి సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కారులకి ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలం , నిజమైన తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించ టానికి ఒక కమిటీ ఏర్పాటు చేయాలి , అమర వీరుల కుటుంబాలన్నింటిని ఆదుకోవాలి , తెలంగాణ ఉద్యమ కారుల అందరికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి , పెన్షన్ , ఉచిత ఆరోగ్య కార్డు , బస్ పాస్ లు ఇవ్వాలి , తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి , నిజమైన ప్రతి ఉద్యమ కారుడికి వర్తింప చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో బచ్చుల పద్మ చారి , పెళ్లూరి విజయ్ కుమార్ , నేలవెల్లి వెంకటేశ్వరావు , భూక్యా రాంబాబు నాయక్ , అర్వపల్లి విద్యాసాగర్ , %జాఎ% అబ్బాస్ అలీ , బాలిన భాస్కర్ రెడ్డి , భూక్యా శ్రీనివాస్ నాయక్ , పగడాల నరేందర్ , లింగనబోయిన సతీష్ , బట్టు రాజేంద్ర నాయక్ , కోడి రెక్క ఉమాశంకర్ , బొబ్బిలి భరత్ చంద్ర , సర్దార్ , గుంతేటి వీరభద్రం , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , రెడ్డి బోయిన వరలక్ష్మి , ఉదయ్ భాస్కర్ , జోకు పర్తి రాజా , అనంత లక్ష్మి , ఏక లక్ష్మి , కృష్ణ వేణి , పద్మ స్వరూప , ధన లక్ష్మి , ఉల్లంగి పద్మ తదితరులు పాల్గొన్నారు .

## నాణ్యత లేని రోడ్డు వేసిన కొద్ది రోజులకే పగుళ్లు

**- పట్టించుకోని అధికారులు కానరాని క్వాలిటీ అధికారులు**



**ఓదెల/ పెద్దపల్లి జూన్ 09(అక్షరం న్యూస్):** ఓదెల గ్రామం నుండి జిల్లా కేంద్రానికి దాదాపు కోట్ల వ్యయంతో రోడ్డు మంజూరు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో రోడ్డు పనులు చక చక ఆగం మేఘాల మీద చేయడం వలన విలువైన పనులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించడంతో కొద్దిరోజులకే రోడ్డు మొత్తం పగుళు చూపాయి కొద్దిపాటి వర్షానికే ఎక్కడికి అక్కడ రోడ్డు పొంగి పోయింది రోడ్డు చెక్కలు పాసిన కాడ గుత్తేదారి డస్టు తల్లి వదిలేశారు ఇంత జరిగినా అధికారులు క్వాలిటీ అధికారులు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు కోట్లాది రూపాయలు పెట్టి వేసిన రోడ్డు కొద్ది రోజులకే ఎక్కడికక్కడ పగులు చూపడం అక్కడక్కడ పూర్తిగా కృంగిపోవడం మరి నడిరోడ్డుపై చెక్కలు వాసిన సందర్భాన్ని చూసి దానిపై డస్ట్ చల్లి వదిలి వదిలిపెట్టారుఏంటా అని ఆశ్చర్యానికి గురవుతున్నారు కాంట్రాక్టర్ ఆగ మేఘాల మీద పనిచేయడం వల్లనే ఇలాంటి జరుగుతున్నాయని ఏ అధికారి కూడా దీనిపై స్పందించకపోవడం చర్య తీసుకోకపోవడం విచారకరమని ఎన్నో ఏళ్ల నుండి కలలు కన్నా రోడ్డు వేస్తుంటే సంతోషకరమనిపించింది కానీ ఇలాంటి నాసిరకమైన నిర్మాణం జరుగుతుందని అనుకోలేదని కోట్ల రూపాయలు ఏటిపాలు చేసినట్టు అవుతుందని వెంటనే దీనిపై విచారణ చేపట్టి గుత్తేదారిపై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు అదేవిధంగా రోడ్డు వెంట అనేకమైనటువంటి కరెంటు పోల్స్ కూడా ఎక్కడికక్కడ పెద్ద వెహికల్ వస్తే తలిగే విధంగా ఉన్నాయని కనీసం వాటిని షిఫ్టింగ్ కూడా చేయలేదని అదేవిధంగా ఇక ట్రాన్స్ఫార్మర్లు అయితే అగమ్య గోచరంగా తయారైంది అక్కడక్కడ కొన్ని ట్రాన్స్ఫార్మర్లు ట్రాక్టర్ల వీల్స్ ల మీద బిగించుకొని ఉన్నారని కొన్ని ట్రాన్స్ఫర్లు మాత్రం కిందనే ఉన్నాయని వచ్చేది వర్షాకాలం కాబట్టి వర్షానికి కింద భూమికి కరెంటు పాసై ఏదైనా జరగరాని జరిగితే దీనికి బాధ్యులు ఎవరని ప్రజలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు వెంటనే చర్యలు తీసుకొని విద్యుత్ మరమ్మతు మరియు రోడ్డు పై చర్యలు తీసుకొని నాణ్యమైన రోడ్డు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



**మెదక్, బ్యూరో, హత్నూర, జూన్, 09( అక్షరం న్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2007-08 సంవత్సర పూర్వ విద్యార్థుల సమ్మేళన మల్కాపూర్ శివారులో గల కె.ఎల్.ఎమ్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళననిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు వెంకట కిష్టయ్య ఉపాధ్యాయులు అంజయ్య నరసింహ శర్మ రఘునాథరెడ్డి దయానంద రెడ్డి లీలావతి పాల్గొని ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులను కలవడం చాలాసంతోషంగా ఉంది ఉపాధ్యాయులు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు స్నేహితులు మాట్లాడుతూ ముందుగా రాబోయే రోజుల్లో అందరూ సుఖ సంతోషాలతో ఉండి మరి ఎన్నో ఆత్మీయ సమ్మేళన జరుపుకోవా లి విద్యార్థులు స్నేహితులు ఒకరినొకరు తెలుపుకుంటూ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రాచీన కళలకు ఎప్పటికీ ఆదరణ

**- గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అందుకున్న చిన్నారులకు మంత్రి పొంగులేటి అభినందన..**



**ఖమ్మం/తల్లాడ జూన్ 9 (అక్షరంన్యూస్) ఖమ్మం :** ప్రాచీన కళలకు ఎప్పటికీ ఆదరణ ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నటరాజ నృత్య కళానికేతన్ 48 వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రాష్ట్రాల్లో తమ నృత్య ప్రదర్శనలు చేసిన సందర్భంగా పలువురు చిన్నారులకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కింది. ఈ సందర్భంగా వారిని మంత్రి పొంగులేటి ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు. మంత్రి మాట్లాడుతూ ... పాశ్చాత్య దేశాల్లో కూడా ప్రాచీన కళలకు ఆదరణ లభిస్తోంది అని తెలిపారు. ఇతర దేశాల్లోనే కాకుండా భారతదేశంలో కూడా కూచిపూడి,భరత నాట్యం, కథక్ తదితర కళలలో మంచి ప్రాచుర్యం పొంది జాతీయ, అంతర్ జాతీయ, రాష్ట్ర స్థాయి లో కూడా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుంటున్నారని చెప్పారు. నటరాజ నృత్య కళానికేతన్ వ్యవస్థాపకులు, మాస్టార్ ఎస్. మాధవరావు 48 సంవత్సరాలుగా వేలాది మంది పిల్లలకు శిక్షణ ఇవ్వడం ఎంతో అభినందనీయం అని కొనియాడారు. ఇదే ఒరవడిని కొనసాగించాలని మాధవరావుకు సూచించారు. . పోటీ ప్రపంచంలో అత్యంత కీలకంగా ఉన్న భరత నాట్యం, కథక్ తదితర అంశాలపై నేటితరం చిన్నారులు తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నటరాజ నృత్య కళానికేతన్ వ్యవస్థాపకులు ఎస్ మాధవరావు, సీనియర్ జర్నలిస్టు మాధవరావు యెగినాటి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను యదావిధిగా అమలు చేయాలి

**- సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం**



**మెదక్ బ్యూరో శివంపేట, జూన్ 9 (అక్షరం న్యూస్):** కార్మికుల కు అందరికీ కనీస వేతనం అమలు చేయాలని,లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కార్మిక చట్టాలను యదావిధిగా అమలు చేయాలని హాస్పిటల్ కార్మికుల, గ్రామపంచాయతీ కార్మికుల ,వేతనాలు,మున్సిపల్ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శివంపేట్ మండలం లోని దొంతి గ్రామంలో శివ్వంపేట, వెల్దుర్తి మండలాల ఏరియా కమిటీల పార్టీ సభ్యులకు రాజకీయ క్లాస్ ను బోధిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు గత 100 సంవత్సరాల ముందే అనేక ఐక్య పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను,చట్టాలను సాధించుకున్నార ని ఆయన అన్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ ల ను అమలు చేసిందని ఆయన మండిపడ్డారు.సమాజం లో కార్మికుడు ఉత్పత్తి చేస్తేనే సమాజం మనుగడ కొనసాగుతుందని కార్మికుడి శ్రమ ద్వారానే ఉత్పత్తి సాధ్యమౌతుంది సమాజం కొనసాగుతుందని ఆయన చెప్పారు.కార్మికులు సాధించుకున్న హక్కులలో కనీస వేతనం ఇవ్వాలని , పీ ఎఫ్, ఈ ఎస్ ఐ,ఉద్యోగ భద్రత కల్పించాలనీ, 44 లేబర్ కోడ్ లను 4 లేబర్ కోడ్ లు గా మార్చింది.ప్రపంచమంతా కరోనా భయంలో ఉంటే దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాత్రం కార్మిక చట్టాలను మార్చే పనిలో ఉన్నారు.బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేసిందని ఆయన అన్నారు.ప్రభుత్వ పథకాల్లో పని చేసే స్కీమ్ వర్కర్స్ అంగన్వాడీ,అష,మధ్యాహ్న భోజనం కార్మికులు,2 వ ఏ న్ మ్ లు,ఫీల్డ్ అసిస్టెంట్లు,ఐకేపీ %జఖ్% లు వంటి కార్మికులకు గౌరవ వేతనం పేరుతో,పారితోషికాల పేరుతో శ్రమ దోపిడీ చేస్తూ ఎటువంటి చట్టాలు అమలు కాకుండా చేసిందన్నారు.గ్రామ పంచాయితీ కార్మికులు,మున్సిపల్ కార్మికులు వంటి వారి వెట్టి చాకిరి చేయిస్తూ అప్పుడప్పుడు వేతనాలు సకాలంలో చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేయడం ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని ఆయన అన్నారు . గ్రామీణ ప్రాంతాల లో ప్రజలకు అందుబాటులో ఉండీ సేవలు అందించే కార్మికులు,పారిశ్రామిక రంగం లో పని చేసే కార్మికులు కనీస వేతనాలు లేక అత్యధిక గంటలు పని చేసి చాలి చాలని జీతాలతో జీవితం గడుపుతున్నారని ఆయన అన్నారు. 8 గంటల పని విధానం నుండి 12 గంటలకు పెంచి శ్రమ దోపిడీ చేస్తుందన్నారు.భారత దేశం లో ఉన్న కేరళ రాష్ట్రం లో కనీస వేతనం అమలు అవుతున్నది.కార్మిక చట్టాలను అమలు చేస్తున్నదన్నారు.వలస కార్మికుల పేర్లు నమోదు చేసుకొని వారికి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.మరి కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కార్మికులకు అండగా ఉండాల్సింది పోయి కార్మికులకు అన్యాయం చేస్తుందన్నారు.అంతిమంగా కార్మికులు కార్మిక చట్టాలను కాపాడుకోవడం కోసం కార్మికులంతా ఐక్య పోరాటాలకు సిద్దం కావాలని ,కార్మికులకు నష్టం కలిగించే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై పోరాడడానికి కార్మికులంతా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. మహేందర్ రెడ్డి,కే. మల్లేష్, శంకర్ ,కుమార్, లక్ష్మణ్,విట్టల్,సాయిలు,వెంకట్, శ్రీను,రాములు,వసంత, దితరులు పాల్గొన్నారు.

# నీ ఫోటో గ్రాఫ్ అమోహం.. రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం





**ఓదెల/ పెద్దపల్లి జూన్ 09(అక్షరం న్యూస్):** చిత్రకళలో తృతీయ బహుమతి సాధించిన ఇరుకుల్ల వీరేశం 20 వేల రూపాయల నగదు ప్రోత్సాహం రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతులమీదుగా అందుకున్న ఫోటోగ్రాఫర్ వివరాల్లోకి వెళ్తే ఓదెల మండలం జిలకుంట గ్రామానికి చెందిన గ్రామీణ యువ ఫోటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మకమైన అవార్డు సాధించారు. తన కెరియర్ లో ఎన్నో అద్భుతమైన ఫోటోలు తమ కెమెరాల్లో బంధించి ఎన్నో అవార్డులు తన సొంతం చేసుకున్న వీరేశం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదాపూర్ లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీ నిర్వహించిన అఖిల భారత చిత్రకళా పోటీలో ఇరుకుల్ల వీరేశం తీసిన ఛాయాచిత్రం తృతీయ బహుమతిని గెలుచుకుంది. 2018లో ప్రారంభమైన ఆల్ ఇండియా ఆర్ట్ కాంపిటీషన్ అండ్ ఎగ్జిబిషన్ దేశంలోని సమకాలీన కళా పద్ధతులను అనుసంధానించడానికి ఈ సంస్థ ప్రతి ఏటా చిత్ర కళాకారులను గుర్తించి సన్మానిస్తోంది. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన 5వ ఎడిషన్ పోటీలో వీరేశం ఈ బహుమతి గెలుపొందారు. దేశవ్యాప్తంగా వివిధ నగరాల నుంచి 600 మంది చిత్రకారులు తాము గీసిన చిత్రాలను ఈ పోటీలకు పంపించగా యువ చిత్రకారుడు వీరేశం తీసిన ఫోటోకు తృతీయ స్థానం దక్కింది. శనివారం హైదరాబాదు లోని మాదాపూర్ లో నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా వీరేశం 20 వేల రూపాయల నగదు తో పాటు ప్రశంసా పత్రాన్ని అందు కున్నారు. ఈ సందర్భంగా బహుమతి విజేత వీరేశం మాట్లాడుతూ.... రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తాము తీసిన ఛాయాచిత్రానికి తృతీయ బహుమతి రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువకళాకారులను ప్రోత్సహించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలన్నారు.ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ కె. లక్ష్మి ఐఏఎస్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీలో పాల్గొన్న కళాకారులు రూపొందించిన 162 ఉత్తమ చిత్రాలను మాదాపూర్ లోని ఆర్ట్ గ్యాలరీలో ప్రదర్శన కొరకు ఉంచినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రథమ బహుమతి సాధించిన కర్ణాటక కు చెందిన చంద్రకాంత్ పాటిల్ మరియు దేశంలోని వివిధ చిత్రకారులతోపాటు హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీరేశంకు బహుమతి రావడంతో మండలంలో పలువురు అభినందనలు తెలియజేశారు.

# మూల వాగులో,గుడి చెరువులో మురికినీరు కలవకుండా చర్యలు





**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**
**-గంగాభవాని తల్లి బోనాల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 08 (అక్షరం న్యూస్):** మూల వాగులో,గుడి చెరువులో మురికినీరు కలవకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.ఆదివారం వేములవాడ పట్టణంలో గంగపుత్ర సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గంగాభవాని తల్లి బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వారు మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు వలన సకాలంలో వర్షాలు పడి చెరువులు నిండి ప్రజాలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నారు.. గంగమ్మ తల్లి వద్దకు వచ్చేలా అనుబంధంగా బ్రిడ్డి నిర్మాణనికి గతంలోనే అంచనాలు రూపొందించి అధికారులకు పంపమని కానీ ఎన్నికల కోడ్ కారణంగా కొంత ఆలస్యం అయ్యిందన్నారు..త్వరలోనే బ్రిడ్డి నిర్మాణ పనులు ప్రారంభం అవతాయన్నారు..మూల వాగులో,గుడి చెరువులో మురికి నీరు కలవకుండా చర్యలు చేపడుతున్నాం అన్నారు.గుడిచెరువు లోకి మురుగు నీరు చేరడం వలన చేపలకు ఆక్సిజన్ అందక చనిపోతున్నాయని ,అలాగే యాత్రికులు కూడా మురుగు నీరు ద్వారా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. 16 కాలువల ద్వారా మురికి నీరు గుడి చెరువులోకి కలవకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని గత ప్రభుత్వంలో ఎన్ని సార్లు విన్నవించుకున్న పట్టించుకున్న పాపానపోలేదన్నారు....చుక్కా మురికి నీరు గుడి చెరువులోకి, మూల వాగులోకి చేరకుండా ప్రభుత్వం త్వరలోనే పనులను ప్రారంభిస్తుదన్నారు..వచ్చే పండగ ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగేలా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.



## అనారోగ్యంతో సెక్యూరిటీ గార్డ్ మృతి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 09 అక్షరం న్యూస్:** ఆర్జీ -3 డివిజన్ లో ఎస్ఐఎస్ఎఫ్ కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహించే భోగ రమేష్ ఆదివారం అనారోగ్యం తో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బేగంపేట గ్రామానికి చెందిన రమేష్ గత కొద్ది రోజులు గా అనారోగ్యం తో బాధ పడుతున్నాడు. శనివారం అస్వస్థత కు గురి కాగా కుటుంబ సభ్యులు హైదరాబాద్ దవాఖానా కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. రమేష్ కు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని రామగిరి మండల ఐ ఎన్ టీ యూసి అధ్యక్షుడు ఉడుత శంకర్ యాదవ్, తోటి సెక్యూరిటీ గార్డ్ లు సూపర్వేజర్ కలవేణి సదానందం, కొండ్ర సంజీవ్ మోతుకూరి వెంకటేష్, శ్రీరాముల కుమార్, ఎదుల శ్రీకాంత్, కల్వ ల రాజు, కొరవేనా శ్రీకాంత్, కానిగంటి నాగరాజు, గుర్రం చంద్రశేఖర్ పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

## పరామర్శ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 09 అక్షరం న్యూస్ :** రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన ఇజ్జగిరి ప్రతాప్ ఇటీవల జీడికే11%నూ% ఇంక్లైన్ లో ఎల్ హెచ్ డి ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు గనిలో మృతిచెందగా ఆ కుటుంబ సభ్యులను పన్నూరు తాజా మాజీ సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి ఆదివారం పెద్దకర్మకు హాజరై ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మాజీ ఎంపిటిసి పంజాల శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ దామెర శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ చిందం సమన్న, చిందం రమేష్, పిట్టల రాజమౌళి, నాగుల శ్రీనివాస్,తదితరులున్నారు.

## ఘనంగా బీర్సా ముండా వర్ధంతి



**ములుగు/నూగూరు వెంకటాపురం/జూన్ 9/అక్షరం న్యూస్:** ఆదివాసీల ఆత్మగౌరం,అస్తిత్వం కోసం బ్రిటిష్ సైన్యంతో పోరాడిన మన్యం వీరుడు శ్రీ భగవాన్ దాస్ బీర్సా ముండా 124 వర్ధంతిని ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలోని ర.భ అతిధి గృహ ఆవర ణలో భీర్సా ముండా చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు.అనం తరం సంఘ నాయకులు మాట్లాడుతూ..నేటి ఆదివాసి యువత బీర్సా ముండా ఉద్యమ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఆదివాసి సమాజం కోసం ఉద్యమాలు చేయాలని కోరారు. రాజ్యాంగంలో ఆదివాసులకు కల్పించిన హక్కులు,చట్టాలు అమలు కొరకు భీర్సా ముండా ఉద్యమ స్ఫూర్తితో గెరిల్లా పోరాటాలు చేయాలని ఆదివాసి యువతకు పిలుపు నిచ్చారు.తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రా రావు,ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్,తుడుం దెబ్బ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు చింత సోమరాజు,పూనెం మునేశ్వరరావు,వాసం కుమార్,తాటి అశోక్, స్వాతి,నందిని,ఆదివాసి యువత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే అన్ని వసతులు

**- విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు**



**ఓదెల/ పెద్దపల్లి జూన్ 09(అక్షరం న్యూస్):** ఓదెల జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు ఈ ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి విద్యార్థి ఇంటి కి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు బండి శోభారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఏటా కొత్త విద్యసంవత్సరం ప్రారంభంలోనే ఉచిత యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు నోట్బుక్స్ అందిస్తుందని ప్రైవేటు కంటే ఎన్నో రేట్లు విద్య నిపుణులైన ఉపాధ్యాయుల ద్వారా పాఠాలు బోధిస్తారని అదేవిధంగా ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం అదేవిధంగా మంచి గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులచే విద్య బోధన కలుగుతుందని దానితోపాటు క్రీడలను ప్రోత్సహిస్తూ విద్యార్థులను మంచి ప్రయోజకులుగా తీర్చి దిద్దగలమని అన్నారు అదేవిధంగా విద్యార్థులను కార్పొరేట్ ప్రైవేటు స్కూళ్లలో వేసి తల్లిదండ్రులు అప్పులపాలవుతున్నారని ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యాబోధనతోపాటు క్రీడలకు అవకాశం కల్పిస్తుందని తప్పకుండా పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలకు పంపించి పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులను కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేష్ ప్రధానోపాధ్యాయురాలు బండి శోభారాణి ఉపాధ్యాయులు ఏంటి జాన్ రాములు కళ్యాణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ 09 - (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని జవహర్ లాల్ నెహ్రూ హై స్కూల్ లో 2002-2003వ సంవత్సరంలో పదవతరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. 21 సవంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ నరహరిశర్మ, ఉపాధ్యాయులు జహన్మోహన్, వేణు, సూర్యప్రకాష్, రమేష్, శ్రీకాంత్, ఊర్మిళ, ఉమారాణి, విద్యార్థులు కీసరి అర్జున్, నేరెళ్ల మధు, సాగరం మహేష్, నామాల శేఖర్, బుస్స అయ్యప్ప,కనగర్తి రాజు , సాయి కృష్ణ , వంశీ, కర్ణ, మురళి, శిరీష, సాత్విక, అనుష, శ్రీనిత, స్వాతి, శ్వేత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు యువతకు స్ఫూర్తిదాయకం..

**- ప్రశ్నించే గొంతుగా చట్టసభలోకి వెళ్లడం హర్షించదగ్గ విషయం**
**- కేసీఆర్ కుటుంబ పాలనకు కూకటివేళ్ల తో పెకలించడంలో మల్లన్న క్రియాశీలక పాత్ర పోషించాడు**
**- మల్లన్న గెలుపు కోసం కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, తీన్మార్ మల్లన్న టీం సభ్యులకు కృతజ్ఞతలు**
**- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూల్కూరి వీరారెడ్డి**



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 9/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండలం కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో, పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా తీన్మార్ మల్లన్న టీం సభ్యుల ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. తీన్మార్ మల్లన్న గెలుపును ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముల్కూరి వీరారెడ్డి, తీన్మార్ మల్లన్న టీం జిల్లా సభ్యులు తుడుం రాజేష్ మాట్లాడుతూ, మల్లన్న ఒక వ్యక్తి కాదు ఆయన ఒక శక్తి అన్నారు. నిరాడంబరుడు నిగర్వి నిత్యం బడుగు బలహీన వర్గాల పక్షాన కొట్లాడి వారికి తగు న్యాయం చేసేంతవరకు ఆలు పెరగని పోరాటం చేసిన ధిక్కార దిశాలి అని వారు పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ కేసీఆర్ వారి కుటుంబ పాలనకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడి వారి పాలనను కూకటివేళ్ల తో సహా పెకలించడంలో మల్లన్న క్రియాశీలక పాత్ర పోషించారని వారన్నారు. గత ప్రభుత్వం టిఆర్ఎస్ చేస్తున్న అవినీతి అక్రమాలను ఎప్పటికప్పుడు, తన క్యూ న్యూస్ వేదికగా ప్రజలకు తెలిసేలా చేసి సామాన్య ప్రజలను సైతం చైతన్య పరిచారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్త కథనాలు ప్రచురిస్తున్నాడని ప్రజలందరికీ తమ అసమర్ధ పాలన గురించి అవగాహన కల్పిస్తున్నాడని అసహనానికి గురైన గత బిఆర్ఎస్ ప్రభుత్వం మల్లన్న పై ఎలాంటి ఆధారం లేకుండా అనేక అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేశారు. అనేక సందర్భాల్లో ఆయన క్యూ న్యూస్ ఆఫీస్ పై దాడి చేసి ఆఫీస్ పరికరాలన్నీ ధ్వంసం చేసిన ఇవేవీ లెక్క చేయని మల్లన్న బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న నియంతృత్వ పాలనను అంతమొందించాలనే ఉద్దేశంతో నాటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీకి దిగారు కానీ అప్పటికి అధికారంలో ఉన్న టిఆర్ఎస్ అధికార మదంతో మల్లన్న గెలవకూడదని కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి క్రాస్ ఓటింగ్ జరిపించి మల్లన్న ఓడించారని వారు మండిపడ్డారు. మల్లన్న పడి లేచిన కెరటంలాగా అదే బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిపై ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఎంతో సంతోషదాయకమన్నారు.. ఈ గెలుపు ఎంతో మంది యువతకు నిరుద్యోగులకు స్ఫూర్తిదాయకమని తెలియజేస్తూ,మల్లన్న గెలుపు కోసం కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, తీన్మార్ మల్లన్న టీం సభ్యులకు, నిరుద్యోగ యువతకు,ప్రత్యేక కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తమ్మిశెట్టి రాందాస్, సంకు సత్తిరెడ్డి, తగిరె వెంకటరెడ్డి, నుద్దునూరు లింగయ్య, నాగరాజు,తీన్మార్ మల్లన్న టీం సభ్యులు, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో అత్యుత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు సన్మానం







**జ్యోతి నగర్ జూన్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** స్థానిక ఎఫ్ సిఐ రోడ్డు లోని కాజిపల్లి గ్రామంలో గల శ్రీమయి కన్వెన్షన్ ఏసీ హాల్ లో ఆదివారం అమ్మా నాన్నకు ప్రేమతో కార్యక్రమంలో భాగంగా రామగుండం నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో అత్యుత్తమ జిపిఏ తో ఉత్తీర్ణులు అయిన పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు, ఆ పిల్లల తల్లితండ్రులకు బీజేపీ అసెంబ్లీ ఇంఛార్జి కందుల సంధ్యారాణి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సంధ్యారాణి మాట్లాడుతూ జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేని ఇద్దరు వ్యక్తులు మన కోసం మన గెలుపు కోసం నిరంతరం కష్టపడే నాన్న ఒకరైతే, మన ప్రతి పిలుపులోనూ ప్రతి బాధలోనూ, ప్రతి సంతోషంలోనూ తోడయ్యే అమ్మ ఇంకొకరు. ఎంత ఎత్తుకి ఎదిగినా నువ్వు ప్రపంచంలో అందరికీ తెలియకపోవచ్చు కానీ నిన్నే ప్రపంచంగా భావించే వాళ్లు తల్లితండ్రులు మాత్రమే అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. దాదాపు నాలుగు వందల మంది విద్యార్థులు వాళ్ల తల్లితండ్రులతో కలిసి వచ్చిన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. పిల్లలను తల్లితండ్రులను కలిపి శాలువా కప్పి, మెమొంటో ఇవ్వగా పిల్లలచే తల్లితండ్రులపై పూలు చల్లించి ఆశీర్వాదం తీసుకున్నారు పిల్లలు. ఈ కార్యక్రమంలో తల్లితండ్రుల కళ్ళు చెమ్మగిల్లగా పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇలాంటి విలువలు నేర్పే కార్యక్రమాలు చేయడం అమ్మతనం తెలిసిన నాయకురాలు కందుల సంధ్యారాణి కే తెలుసు అని తల్లితండ్రులు కొనియాడారు. ఈరోజు కందుల సంధ్యారాణి పుట్టినరోజు కూడా కావడం వల్ల పిల్లలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య బీజేపీ మండల అధ్యక్షులు బాణాల స్వామి, కోడూరి రమేష్, నవీన్ గౌడ్, మిట్టపల్లి సతీష్, కొమ్ము గట్టయ్య, గుండబోయిన భూమయ్య, సీనియర్ నాయకులు తోట కుమారస్వామి, కోమల మహేష్, పైతరు రాజు, పార్లిమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ సుమంత్ పటేల్, కొమ్మల స్వామి, ప్రవీణ్, పద్మ, సాగర్, అపర్ణ, మనోహర, విజయ, నరేష్ బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ 1 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన రామగుండం పోలీస్ కమిషనర్





**జ్యోతి నగర్ జూన్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలో గోదావరిఖని లోని చైతన్య డిగ్రీ కళాశాల, పెద్దపల్లి పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ కేంద్రం లోని ఆర్ బి హెచ్ పి స్కూల్, ప్రభుత్వ బాలుర స్కూల్ లలో ఏర్పాటు చేసిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఆదివారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున 500 మీటర్ల లోపు ఎవరు కూడా గుమి కూడా వద్దని సూచించారు. సిపి వెంట పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్, మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపిఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు గోదావరిఖని ఏసిపి రమేష్ పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ,మంచిరాల ఏసిపి ఆర్ ప్రకాష్, ఏ ఆర్ ఏసీపీ సురేంద్ర, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, పెద్దపెల్లి సిఐ కృష్ణ మంచిర్యాల ఇన్స్పెక్టర్ బన్సీలాల్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, ఎస్ఐ లు ఉన్నారు.

# పట్టణంలో ఇకపై లోవోల్టేజ్ సమస్య ఉండదు..







**- విద్యుత్ ఏఈ మహేంద్రబాబు...**

**మహబూబాబాద్/గార్ల/జూన్ 9/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా,గార్ల పట్టణంలో ఇక ముందు లో వోల్టేజ్ సమస్య తలెత్తకుండ నాలుగు 100 కె.వి ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేస్తున్నట్లు గార్ల మండల విద్యుత్ శాఖ ఏఈ మహేంద్రబాబు అన్నారు. పట్టణంలో లో వోల్టేజ్ సమస్య ఏర్పడుతున్నదని దానితో పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని గ్రహించిన ఏఈ ఆదివారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ప్రక్కన 100 కె.వి ట్రాన్స్ఫార్మర్ ను తన సిబ్బందితో కలసి ఏర్పాటు చేశారు. దానితోపాటు శివాలయం, వాటర్ ట్యాంక్ బజార్,అంబేద్కర్ కాలనీలలో మిగిలిన వాటిని అమర్చినట్లు ఏఈ తెలిపారు.ఫోర్ మెన్ సాంబమూర్తి, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సహాయ సిబ్బంది, నరేష్, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609